ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

# స్నేహ

జూలై 24, 2005

Entered

# అరచేతిలో టీవీ

ఈ వారం అతిథి

శాంతా సిన్హా

ఇంటి సంగతులు

అద్దె ఇంటిలోనూ సాధ్యమే

టర్నింగ్ పాయింట్



కొమురం భీం

# హ్యాపీ బర్త్ డే

24.7.2005 నుంచి 30.7.2005 వరకు

## ఆహ్వానం

పదేళ్ల లోపు చిన్నారులందరికీ ఈ 'హ్యాపీ బర్త్‌డే' శీర్షిక కింద ఉచితంగా శుభాకాంక్షలు తెలియచేస్తాం. దీనికి మీరు చేయవలసిందల్లా మీ చిన్నారి పుట్టిన తేదీకి 20 రోజులు ముందుగా ఓ కలర్ ఫొటో జత చేసి మీ చిన్నారి పేరు, పుట్టిన తేదీ, తల్లిదండ్రుల పేర్లు, చిరునామా వంటి వివరాలు పంపడమే. e mail ద్వారా కూడా ఫొటోలు పంపవచ్చు. ప్రజాశక్తి శుభాకాంక్షలతో మీ చిన్నారి పుట్టిన రోజును ఆనందంగా జరుపుకోండి.

పంపవలసిన చిరునామా:
హ్యాపీ బర్త్‌డే, స్నేహ, ప్రజాశక్తి ఆదివారం అనుబంధం,
1-1-298/4, స్ట్రీట్ నెం.1,
అశోక్ నగర్, హైదరాబాద్-20

e mail:
happybirthday_prajasakti@yahoo.com

ఎన్. జోత్స్న
3సం॥, 24.7.2002
ఆశాలత-వెంకటేశ్వర రెడ్డి
పొదిలి-ప్రకాశం

టాన్య
జులై-24
లైజి-జోషి
హిందూపురం

పి. వీణ
5సం॥, 27.7.2000
రత్న-చక్రి
హైదరాబాద్

కె. శరత్మల్లిక
7సం॥, 27.7.1998
దేవి-గంగాధర్
ఉక్కునగరం-విశాఖ

ఎస్. విజేత
9సం॥, 27.7.1996
లక్ష్మి-సత్యనారాయణ
ఉక్కునగరం-విశాఖ

అమృత
4సం॥, 27.7.2001
సువార్త-జోసఫ్
నకిరేకల్లు-గుంటూరు

అమృత
జున్-28
పద్మావతి-చంద్రారావు
దోనివాని లక్ష్మీపురం-విశాఖ

హేమంత్ సాయి
2సం॥, 28.7.2003
సమతల-నాగభూషణరావు
విజయవాడ-కృష్ణా

కె. ధరణి
3సం॥, 29.7.2002
లక్ష్మీదేవి-రంగాస్వామిశెట్టి
గోనేగండ్ల-కర్నూలు

ధనుష్
3సం॥, 30.7.2002
కాత్యాణి-రాము
భద్రాచలం-ఖమ్మం

కె. నోషిత
4సం॥, 30.7.2001
సంధ్య-వెంకటేశ్వర్లు
పోద్దుటూరు-ఖమ్మం

వి. విద్యాధరణి
5సం॥, జున్-2000
లక్ష్మి-నారాయణ
ఇడుపూరు-ప్రకాశం

పి. సౌమ్య
1సం॥, జులై-2004
జయశ్రీ-జహంగీర్‌గౌడ్
ఆత్మకూరు-నల్లగొండ

హేమంతసాయి
1సం॥, జులై-2004
రేవతమ్మ-క్రిష్టప్ప
ఇందిరానగర్-అనంతపురం

ఈ వారం అతిథి

# ప్రశ్నించే గుణాన్ని కోల్పోకూడదు!

## మన అతిథి గురించి...

| | | |
|---|---|---|
| పేరు | - | శాంతాసిన్హా |
| పుట్టిన ఊరు | - | నెల్లూరు |
| తేది | - | 7 జనవరి 1950 |
| విద్య | - | ఎం ఏ, పిహెచ్‌డి. జెఎన్‌టియు, న్యూఢిల్లీ |
| వృత్తి | - | ప్రొఫెసర్, హైదరాబాద్ యూనివర్సిటీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్సెస్ |
| నచ్చిన వ్యక్తి | - | మహాత్మాగాంధీ |
| నచ్చని అంశం | - | నిజంగా ఏవీ లేవు. |
| హాబీ | - | సినిమాలు చూడ్డం. |

**మన** సమాజంలో మధ్యతరగతి వర్గం చాలా ముఖ్యమైంది అని నా అభిప్రాయం. ఆ వర్గానికి త్యాగం, బాధ్యత, స్ఫూర్తి లేనిదే వీలుపడదు. ఇప్పుడున్న పరిస్థితి చాలా క్లిష్టమైంది కదా! కన్స్యూమరిజం అంటామే...వస్తువ్యామోహ సంస్కృతి, ఒక విధమైన పోటీకి మధ్యతరగతి వర్గం గురై ఉంది... గురవ్వుతూ ఉంది. వీటి తాకిడిలో పడిన మధ్యతరగతి వర్గం తమ వంతు పాత్ర తాము నిర్వహించడంలేదు. అలా ఉంటే ఎట్లా కుదురుతుంది ? ఇప్పుడు...మన సమాజంలో ఎలాంటి మార్పు జరగాలన్నా ఆ మధ్యతరగతి వర్గం పాల్గోవాలి కదా! ఎలాంటి విప్లవాత్మక మార్పులు తీసుకురావాలన్నా మధ్యతరగతి వర్గం పాల్గోవాల్సిందే. మన జాతీయోద్యమంలో ఆ వర్గం వాళ్ళు గణనీయంగా పాల్గొన్నారు. కానీ ఇప్పుడు ఆ మధ్యతరగతి వర్గపు జనులు చెప్పలేనంత కన్స్యూమరిజం సుడిగుండంలో పడిపోయారు. పోటీ ప్రపంచంలో ఇరుక్కున్నారు. దానితో ఆ మహత్తర పాత్ర పోషించలేకపోతున్నారు.

ఏ ప్రశ్నించే గుణాన్నయితే మధ్యతరగతి కోల్పోయిందో దానిని తిరిగి సంపాదించుకోవాలి. నిత్యజీవితంలో మనం చట్టబద్ధంగా ప్రవర్తించాలి. షాపుకెళితే బిల్లు తీసుకోవడం దగ్గర్నుంచి మనకుమనంగా అన్ని రకాల పన్నులు చెల్లించడం వరకూ మనం చట్టాన్ని పాటించాలి. అప్పుడు ఎవర్నయినా ప్రశ్నించే అధికారం మనకొస్తుంది. లేకపోతే ప్రశ్నించే అధికారాన్ని కోల్పోతాం. అప్పుడు మన మాట వినేవారే ఉండరు.

దేశం ముందుకే వెళ్లాలి. అలా వెళ్ళాలంటే మధ్యతరగతి లేందే ఎలా అవుతుంది? మన మధ్యతరగతివాళ్లేమో ఎవరికివారు మనం ఏం చేయగలం, మన వల్ల ఏమౌతుంది, మనకెందుకులే అనే నిరాశా నిస్పృహలలో పడిపోయారు. అలా వీలుకాదు. వాడవాడకు సిటిజన్ కమిటీలు వేయాలి. ప్రతి సమస్యను పట్టించుకోవాలి... నిరాశా నిస్పృహలు వదిలించుకోవాలి. సమాజాభివృద్ధిలో పాల్గోవాలి. అంతే!

Shanthe

## ఈ సంచికలో...


టపా ... 2
టర్నింగ్‌పాయింట్ 4
సలహాలు ... 5
ఇంటి సంగతులు ... 6
నేర్చుకుందాం..రా! ... 7
సినిమా కబుర్లు ... 11
బాలనేస్తాలు ... 12
అట్టమీది కథ ... 14
తెంగ్లీషు ... 20
ఓ ఊరి కథ ... 21

సీరియల్ 8
మాధవి

నోరు సూక్ష్మజీవుల మ్యూజియం
ఆరోగ్యం... 17

ఇంకా,,,



మనసా తెలుసా
టీనేజ్ మార్పులకు కంగారొద్దు 22

పప్పెట్ ఇంటర్వ్యూ ... 19
విజ్ఞానవీచిక ... 23
కొత్త పుస్తకాలు ... 24

గొల్లుమన్న అల్లుడు
కథ ... 18

# టపా

## శీర్షికలన్నీ బాగున్నాయి

ఆదివారం అనుబంధం సంచిక "స్నేహ" అన్నివిధాలా అలరించింది. ముఖ్యంగా "టర్నింగ్ పాయింట్"లో "వంద ఏ మాత్రం... వందేమాతరం" చాలా బాగా నచ్చింది. చదువుతుంటే నా చిన్ననాటి స్మృతులు గుర్తొచ్చాయి. ఆనాడు దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో త్యాగమూర్తుల పోరాటగాథలు మా పెద్దవాళ్లంతా కథలుకథలుగా చెబుతుంటే సంభ్రమాశ్చర్యాలతో ఆసక్తిగా వినేవాళ్లం. ఈనాడు కొన్ని వార్తాపత్రికలు, టీవీలు సినిమాలు వగైరా ప్రచారసాధనాలు బూర్జువా దుష్టసంస్కృతిని నిత్యం సమాజంపై కొకొల్లలుగా వెదజల్లుతున్నాయి. ఈ తరుణంలో దేశంకోసం దేశసౌభాగ్యం కోసం ముఖ్యంగా శ్రామిక జనం హక్కుల కోసం న్యాయపోరాటం చేసిన, చేస్తున్న త్యాగమూర్తుల త్యాగనిరతి మరుగునపడిపోతోంది.

ఈ సంచికలో అనుబంధానికి విలువెంత, సైన్స్‌సెన్స్, పప్పెట్ ఇంటర్వ్యూ, హాయ్ న్యూ కమర్, టీనేజ్ మేనేజ్‌మెంట్, ఆరోగ్యం సలహాలు చాలాచాలా బాగున్నాయి. మంచి మార్పులతో సంచికను అందించిన మీకు నా అభినందనలు.

**కేతా నరసింహమూర్తి,** పశ్చిమగోదావరి.



## "స్నేహ" మా నేస్తం

నూతన ఫీచర్లతో కొత్త అందాన్ని సంతరించుకున్న ప్రజాశక్తి ఆదివారం అనుబంధం "స్నేహ" చాలా బాగుంది. పిల్లలకు, విద్యార్థులకు, మహిళలకు, యువతీయువకులకు కావలసిన సమాచారాన్ని పొందుపరచి కొత్త తరహాలో అందిస్తున్న ఈ "స్నేహ" తొలి సంచికతోనే "మా నేస్తం" అయిందనడానికి గర్వపడుతున్నాం. ఫోటోలూ, కార్టూన్లూ చాలా చక్కగానూ, స్పష్టంగానూ ఉన్నాయి. "ఆరోగ్యం" శీర్షికలో రచన కాలానుగుణంగా బాగుంది.

**పి. ఆర్. శ్రీదేవి, నాగమల్లీశ్వరి**
సోమల, చిత్తూరు

## మార్పు బాగుంది

స్నేహ" ఆదివారం అనుబంధంలో వచ్చిన మార్పులు చాలా బాగున్నాయి. ఇంటిల్లిపాదీ చదవదగ్గట్టుగా ఉంది. దీనితో పాటు ఉద్యోగవకాశాలు చేర్చితే బాగుంటుంది. రచనలన్నీ బాగున్నాయి.

**పి. శారద, విశాఖ**
జె. శ్రావణి, కొత్తగూడెం

## మన ప్రియతమ నేస్తాలు

"వంటింటి నేస్తాలు" గురించి ఎన్నో విషయాలు తెలుసుకున్నాం. దేశ విదేశాల ప్రాంతీయ వంటకాల రుచులను పసందుగా అందించే వంటింటి నేస్తాలు మన ప్రియతమ నేస్తాలు.

**బి. రాజేశ్వర్**
పొన్కల్

## మరో మంత్రం

"వందేమాతరం" ఆనాటి మంత్రం. దాని గొప్పతనాన్ని నేటి తరానికి బోధించినట్లుగా ఉంది. నేటి సమాజానికి చైతన్యం, సమైక్యతా రాగం కొరవడిందేమోనన్న భావన వస్తోంది. ఒకరికొకరు కలిసి ముందుకు నడిచి, ఆనాటి జాతీయోద్యమ స్ఫూర్తితో దేశాన్ని ముందుకు నడిపేందుకు "వందేమాతరం" ఓ మంత్రం కావాలి. సినిమాలు, మీడియాల వలలో పడి కొట్టుకుపోతున్న యువతరానికి దారిచూపే మార్గం కావాలి. "టర్నింగ్ పాయింట్" శీర్షిక బాగుంది.

**పి. సుప్రియ,**
పెద్ద శంకరంపేట.

## కథ బాగుంది

"అనుబంధానికి వెల ఎంతో..." కథ పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్లు చిన్నదే అయినా గొప్ప నీతిని, అనుబంధాలలో దాగున్న మమకారాన్ని చాటిచెప్పింది. నవతరంలో స్వార్థం తగ్గుతోందని చెప్పిన ఈ కథ చాలా బాగుంది.

**పెందోట వెంకటేశ్వర్లు**
బద్దిపడగ.

# రూ.510/- ల ఇంగ్లీష్ కోర్సు రూ.350/- కే

## హిందీ, తమిళం, కన్నడం మరియు మలయాళం స్పీకింగ్ ఇలా ఎన్నో కోర్సులు ఉచితం!

**కోర్సుకి ఉపయోగపడే 5 ఉచిత పుస్తకాలు**



లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో

**మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్ రూ.350/-కే**

| డివిజన్-1 | డివిజన్-2 | డివిజన్-3 | |
|---|---|---|---|
| రూ.130/- | రూ.170/- | రూ.210/- | రూ.510/- |

**ఇవన్నీ!**

**డివిజన్-1** ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.130/-

**డివిజన్-2** తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.170/-

**డివిజన్-3** ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.210/-

**5 కోర్స్ గిఫ్ట్ పుస్తకాలు ఫ్రీ**
(5 ఇన్ 1 పాకెట్ సైజులో)

1. ఇంగ్లీష్ డిక్షనరీ (ఆంగ్లపదం - తెలుగుఉచ్చారణ - తెలుగు అర్థం)
2. వర్డ్ పవర్ (ఆంగ్ల పదాల అద్భుత శక్తి)
3. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ (ఇంగ్లీష్‌లో ఉత్తరాలు వ్రాసే పద్ధతి)
4. వెర్బ్స్ డిక్షనరీ (క్రియలు - వాటి రూపాలు)
5. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ (ఆంగ్ల సమాన పదాలు & వ్యతిరేక పదాలు)

**Free 12 రోజుల్లో 12 భాషలు Free**
(12 ఇన్ 1 పాకెట్ సైజులో)

| | |
|---|---|
| 1. హిందీ స్పీకింగ్ కోర్సు | 7. పంజాబీ స్పీకింగ్ కోర్సు |
| 2. తమిళ్ స్పీకింగ్ కోర్సు | 8. గుజరాతీ స్పీకింగ్ కోర్సు |
| 3. కన్నడ స్పీకింగ్ కోర్సు | 9. అరబిక్ స్పీకింగ్ కోర్సు |
| 4. మలయాళం స్పీకింగ్ కోర్సు | 10. ఉర్దూ స్పీకింగ్ కోర్సు |
| 5. బెంగాలీ స్పీకింగ్ కోర్సు | 11. ఒరియా స్పీకింగ్ కోర్సు |
| 6. మరాఠీ స్పీకింగ్ కోర్సు | 12. సాన్‌స్క్రిట్ స్పీకింగ్ కోర్సు |

**కోర్స్ అద్భుతంగా ఉంది!**

అవును! ఈ ఇంగ్లీష్ కోర్స్ చాలా అద్భుతంగావుంది. ఎందుకంటే, బాగా చదివినవారికే కాక, కొద్దిగా చదువుకున్న వారికి కూడా అర్థమయ్యేరీతిలో చెప్పిన విధానం చాలా బాగుంది. -కె.సురేష్, హైదరాబాద్.

**ఎక్కడా చూడలేదు**

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ మాట్లాడలేక పోయేవాడిని. సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి అని ప్రకటన చూసి కోర్స్ కొన్నాను. నిజానికి నేను ఇలాంటి కోర్స్ బుక్స్ ఎక్కడా చూడలేదు. - వై.చంద్రశేఖర్, విశాఖపట్నం.

**సులభంగా వుంది**

చాలా పుస్తకాలు చూశాను. ఇంగ్లీష్ నేర్పే విధానం ఆ పుస్తకాల్లో అర్థమయ్యేది కాదు నాకు, ఈ కోర్స్ కొని చదువుతుంటే, ఇంగ్లీష్ ఇంత సులభమా అనిపించేంతగా వుంది. చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకొన్నాను. - జె.శ్రీనివాసులు, తిరుపతి.

**ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.**

**STUDENTS' ENGLISH INSTITUTE**

New No. 203, Habibullah Road, T.Nagar, Chennai - 17.

నాకు 3 డివిజన్ల ఇంగ్లీష్ కోర్సు, 5 ఉచిత పుస్తకాలు మరియు 12 భాషల కోర్సులు (పోకెట్ సైజువి) ఇవన్నీ కలిపి కేవలం రూ.350/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

3386

Name: .................................................. Age ..........

Address: ..................................................

..................................................

..................................................

.................... Pincode

## టర్నింగ్ పాయింట్

**ఉదయ శంకర్**

మహాభారతం కథలో పాండవులు మా ఐదుగురన్నదమ్ములకూ ఐదూళ్లివ్వండి చాలు అని రాయబారం పంపితే, సూదిమొన ఆనినంత భూమి కూడా ఇవ్వం అని కురు సార్వభౌముడన్నాడని విన్నాం. దానికోసం జరిగిన యుద్ధం, పవిత్ర ధర్మ యుద్ధంగా కీర్తిస్తున్నారు. పురాణగాథగా తరతరాలుగా చెప్పుకుంటున్నారు. అదిలాబాద్ జిల్లాలోని ఓ అడవిబిడ్డడు గిరిజన నాయకుడై పన్నెండూళ్ల గురించి అడిగితే కాల్చిచంపారు. గోండులకోసం పట్టిన పన్నెండూళ్ల పిడికిలి పట్టును సడలించాలని బ్రిటీష్ ప్రభుత్వం తూటాను పేల్చింది. ఆ తూటాకు తన గుండెను ఎదురొడ్డిన వీర గోండుయోధుడే కొమురం భీం.

కొమురం భీం ఓ సాధారణ రాంగోండు గిరిజన ఆకలిదప్పుల, కన్నీటికష్టాల కుటుంబాన 1900వ సంవత్సరంలో పుట్టినవాడు. సంకెపల్లిలో కాపురముంటున్న ఆదివాసీ కుటుంబాలు షావుకార్ల, అడవి అధికార్ల బాధలకు గురయ్యాయి. ఈ బాధల మధ్య కొమురం భీం తండ్రి చిన్ను విషజ్వరానికి గురయ్యాడు. పదిహేనేళ్ళ భీం చూస్తుండగా తండ్రి చనిపోవడం అతన్ని కలచివేసింది. ఆనాటి స్థితిగతులెట్లా ఉన్నాయంటే అటు అడివిపందుల నుండి పంటను కాపాడుకోవడం ఒకెత్తు. వాటిని మించిన దోపిడీపందులయిన షావుకార్లు, జాగిరుదార్లు, వీరి ప్రభువైన నైజాం ప్రభువులను ఎదుర్కోవడమొక ఎత్తు. పదిహేనేళ్ల భీంలాంటి యువగోండులకయితే ఊహకే అందనన్ని కష్టాలవి. కారణం- పరిష్కారం ఎరుగని అమాయక హృదయాలవి. కష్టపడ్డం తప్ప కోపం ఎరుగని శరీరాలవి. ఎందుకొచ్చిందీ బాధ అనే నిర్వేదం ఆవేదనను, ఆలోచనను రగిలిస్తుంది.

**కొమురం భీం అస్సాం వెళ్లాడు. టీ తోటల్లో కూలీగా మారిపోయాడు. అక్కడున్న నాళ్లూ చదువు నేర్చుకున్నాడు. తన బాధలకు కారణాలను గ్రహించుకుంటున్న సమయంలో మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు గురించి, మన్య పోరాటం గురించి విన్నాడు**

యుక్త వయస్కుడైన భీం హృదయం కుతకుతలాడుతోంది. బాధలతో మనసు మెలికెలు తిరుగుతోంది. కానీ ఎందుకీ బాధలో అర్థం కావడంలేదు. ఆ సమయంలో బాబాయిలైన కుర్దు, యేసుల విషయంలో ఓ సంఘటన జరిగింది. వారు

# మన్యం తిరుగుబాటు - భీం పోరుబాట

కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయానికి పట్టేదారు సిద్దిక్ వచ్చి ఈ భూమికి పట్టా నా పేర వుంది. పంట నాదేనని అడ్డంవచ్చాడు. పంటనంతా అప్పనంగా సొంతం చేసుకోబోయాడు. ఎప్పటినుంచి అణుచుకున్నాడో గానీ భీంలోని కోపం కట్టలుతెంచుకుంది. సిద్దిక్ బట్టతలపై కొట్టాడు. సిద్దిక్ అక్కడక్కడే చనిపోయాడు.

సుర్దాపూర్ ఊరు ఊరంతా పోలీసుల ప్రతాపానికి గురైంది. భీం భయపడ్డాడు. బలార్షా వెళ్లి అటునుంచి అటే అస్సాం వెళ్లాడు. అక్కడ టీ తోటల్లో కూలీగా మారిపోయాడు. అక్కడున్న నాళ్లూ చదువు నేర్చుకున్నాడు. తన బాధలకు కారణాలను గ్రహించుకుంటున్న సమయంలో మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు గురించి, మన్య పోరాటం గురించి విన్నాడు. అల్లూరి అలుగుకున్న పదును తమ గిరిజనులదేనని అర్థం చేసుకున్నాడు. పదునెక్కిన చైతన్యంతో అక్కడే తేయాకు తోటల్లో ఒక తిరుగుబాటులో పాల్గొని నిర్బంధానికి గురయ్యాడు. ఇప్పుడు భీం ఒకప్పటి భీం కాదు. జరుగు బాటుకు తిరుగు బాటు నేర్చుకున్న కొమురం భీం కొదమసింగ మయ్యాడు. తేయాకు తోట తిరుగుబాటు కేసుల్లో నిర్బంధం నుంచి తప్పించుకుని చందా మీదుగా కాకన్‌ఘాట్ చేరి లచ్చుం పటేల్ దగ్గర పాలేరు అవతారం ఎత్తాడు.

అప్పటికి తన పుట్టినూరు చుట్టుపక్కల అడివంటుకోబోతోంది. పోరాటజ్వాలలంటుకునే నెగడులా తయారుగా ఉంది. బాబేఝురి నుంచి చుట్టుపక్కల పన్నెండూళ్ల ఆకలిమంట ఎగసెగసిపడుతోంది. కొమురం సూరు, భీం వదినె అని పిలిచే ఆమె, భీంలో నివురుగప్పిన పౌరుషాగ్ని ఆరిపోకుండా రగిలిస్తూ నిరంతరం వెన్నంటే ఉండటం ఓ ముఖ్యవిషయం. ముందు మంచిగా మాట్లాడ్డానికి హైదరాబాద్ వెళ్లి నిజాం నవాబును కలుద్దామనుకున్నాడు. నవాబుగారి దగ్గరకెళ్లడానికి అవకాశమే దొరక్కపోగా అవమానానికి గురై తిరిగివచ్చాడు. అలా కాదని సమస్య ఎక్కడో అక్కడే తేల్చుకోడం మొదలెట్టాలని జోడెన్‌ఘాట్‌లో తన గోండుజనాల్ని కూడేసుకుని జంగ్లాతు అధికార్లమీద తిరుగుబాటు చేశాడు. అరెస్టులు, బెయిళ్లు, సమన్లు. వాటినీ ధిక్కరించి పోలీసుల్ని తన్ని పంపించాడు. తమకంటూ స్వంత సైన్యాన్ని తయారుచేసుకున్నాడు. ప్రభుత్వానికి, గోండు-కొలాం గిరిజనులకీ మధ్య యుద్ధభేరీ మోగించాడు. తనలోకి అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని ఆవహించుకున్నాడు. చర్చలకని కలెక్టర్ పిలిచినా...పన్నెండూళ్ళపై తమకు రాజ్యాధికారం ఇవ్వాలని హూంకరించాడు. అప్పటి హూంకార స్వర తీవ్రత అతని ఒంట్లోకి తెల్లోడి తుపాకీ తూటా దూసుకెళ్లే వరకూ తగ్గలేదు. ఒకనాటి పిరికితనపు పరారీ పరుగు, పోరాట చేవలా పదునుదేరి బ్రిటిష్‌దొరల, నైజాం పాలకుల గుండెల్లో గుబులు పుట్టించింది.

# సలహాలు

**జి.ఎల్.నరసింహారావు,**
హైకోర్టు న్యాయవాది

## నా భాగం అమ్ముకోవాలంటే

మేము ఇద్దరం అన్నదమ్ములం 1987లో 400గజాల ఇంటి స్థలాన్ని కొని జాయింట్ రిజిస్ట్రేషన్ చేయించుకొన్నాము. ఆ తరువాత కొంత కాలానికి విడిపోయి వేరు వేరుగా వ్యాపారం చేసుకొను చున్నాము. మా అన్నయ్యను పార్టిషన్ చేయ మని కోరాను. చేయనన్నాడు. పెద్దలతో విన్నవించగా చేస్తానులే అన్నాడు. రెండు సంవత్సరాలయ్యింది. చేయుట లేదు. నేను ఆ స్థలాన్ని సగభాగము అమ్ముకోవాలని నిర్ణయించు కొన్నాను. జిరాక్స్ కాపీ వుంది. నా ఆర్థిక ఇబ్బంది వల్ల అమ్మాలి. నేను అమ్మవచ్చా? నేను ఏమి చేయాలి. సలహా ఇవ్వగలరు.

పి. వెంకటేశ్వర్,
వరంగల్‌జిల్లా.

❖ మీ దగ్గర ఉన్న ఇంటిస్థలం (400 గజాలు) జాయింట్ రిజిస్ట్రేషన్ అంటున్నారు. కావున దీనిని అమ్ముటకు మీ భాగమైనా మొత్తం అయినా ఇద్దరి సంతకాలు, అనుమతులు కావలెను, సివిల్ కోర్టులో పార్టిషన్ దావా, వేసుకొని మీ సగభాగం డిక్రీపొందవచ్చును. అప్పుడు డిక్రీ అయిన నీ భాగం అమ్మడానికి మీ సహోదరుడి ప్రమేయం లేకుండా నీకు సర్వహక్కులు ఉంటాయి.

## నాన్న ఆస్థిలో నా వాటా ఎంత ?

వేము ముగ్గురము అక్క చెల్లెళ్లము. మాది రంగారెడ్డి జిల్లా పరిగి గ్రామం. మా నాయన చనిపోయిన తరువాత బ్యాంకులో 2 లక్షల ఫిక్స్‌డ్ బాండ్స్ ఉన్నాయి. అందులో నాకు వాటా రావాలని కోర్టులో కేసువేశాను. మా అమ్మ, అక్క, చెల్లెలు కలసి నా వాటా ఇవ్వబోమని చెప్పారు. నేను కేసువేసాను. మా అమ్మ, చెల్లెలు చనిపోయారు. చెల్లెలికి ఒక కూతురు ఉన్నది. అక్కకు ఓ కూతురు ఉన్నది. మా నాయన ఆస్తిలో ఒక నెంబర్ గల ఇల్లు నా పేర ఉన్నది. అమ్మ పేరగల ఇంటిలో మా ముగ్గురి వాటా ఉంటుంది గదా? కేసు ఇంకనూ కొనసాగుతున్నది. మాకు వర్తించే హక్కులు తెలియజేయగలరు.

సాబెరబేగం,
పరిగి.

❖ మీరు ఈ పాటికే కోర్టులో దావా వేశారు. కావున మీకు రావలసిన వాటా మీకు తప్పకుండా వస్తుంది. మీ అక్కగాని, చెల్లి కూతురు గాని, (మీ ప్రతివాదులు) ఆ ఇంటిని కూడ ఉమ్మడి ఆస్థి అని నిరూపిస్తే మీ పేరిట గల ఇంట్లో వారికి సమానమైన హక్కు ఉంటుంది. మీ అమ్మ పేరిటగల ఇంట్లో కూడా వారితోపాటు మీకు సమానమైన హక్కు ఉంటుంది.




## ఆంగ్లభాష హత్యపై కేసు


నటుడు సిబ్బెర్

బ్రిటన్ వ్యంగ్య రచయిత, తరువాత న్యాయమూర్తిగా పని చేసిన హెన్రీ ఫీల్డింగ్ 1740 మార్చి 17న సమకాలీన కవి, నటుడు కూలీ సిబ్బెర్ ఆంగ్లభాషను హత్య చేశాడని ఆరోపిస్తూ కోర్టుకు రప్పించాడు. ఫీల్డింగ్‌కు సిబ్బెర్ అంటే అసలు గిట్టేది కాదు. అతనిపై వేసిన కుళ్లు జోకులు ఆనాడు లండన్ కాఫీ హోటళ్లలో చర్చ నీయాంశంగా ఉండేవి. షేక్స్పియర్ రచన రిచర్డ్-3 ఆధారంగా సిబ్బెర్ రచించి, నటించిన నాటిక బహుళ ప్రచారం పొందింది. దానిని తరువాత 150 సంవత్సరాల పాటు ప్రదర్శించారు.

ఇంటి సంగతులు

హిమ

# అద్దె ఇంట్లోనూ సాధ్యమే

చూడముచ్చటగా ఉన్న ఇల్లు...చిన్నా పెద్దా మొక్కలతో తీర్చిదిద్దినట్లున్న అందమైన పెరడు...గాలికి అలవోకగా ఊగుతున్న పూబాలలు...ముత్యాల్లా మెరుస్తున్న వర్షపు నీటి బిందువులు...వాటినుంచి వస్తున్న పరిమళం...

చాలా బిజీగా ఏవేవో ఆలోచనలతో అటువైపు వెళుతున్న మీకు ఇలాంటి ఇల్లే కనిపిస్తే....చిరాగ్గా ఉన్న మీ మొహం చిరునవ్వుతో విచ్చుకుంటుంది. క్షణకాలం అలాగే చూస్తూ ఉండిపోతారు. కొద్దిసేపిక్కడే గడిపితే బాగుండుననుకుంటారు. చూడటానికి చిన్నదే అయినా చుట్టూ మొక్కలతో ఎంత ఆకర్షణీయంగా ఉంది. ఈ ఇంటి గల వాళ్లకు గార్డెనింగ్ ఒక హాబీనేమో అనుకుంటారు కదూ.

ఇలా అందరి దృష్టినీ ఆకర్షించేలా ఇంటిని తీర్చిదిద్దుకోవాలని ఎవరికనిపించదు? గార్డెనింగ్ మీకూ ఇష్టమే కానీ ఇలా ఇంటిని తీర్చిదిద్దుకోగలుగుతున్నారా? 'ఈ పట్టణాల్లోనా...ఇళ్ళే ఇరుకుగా ఉంటాయి. ఆ పై అద్దె ఇల్లు చుట్టూ స్థలమా? సరేసరి. స్వేచ్ఛగా తిరగడానికే సరిపోదు. ఇంకా మొక్కలు పెంచడమా? ఎలా సాధ్యం' అనుకుంటున్నారు. కానీ మీ అభిరుచినిప్పుడు చంపుకోవాల్సిన అవసరంలేదు. మీ ఇల్లు చిన్నదే అయినా... చుట్టూ తగినంత స్థలం లేకపోయినా... మీకిష్టమైన మొక్కల్ని పెంచుకోవచ్చు. దీనికనువైనవే టెర్రస్ గార్డెన్స్. అంటే డాబా మీద, కింద పోర్షన్ అయితే వరండాలో మొక్కలు పెంచడమన్నమాట. దీనిలో డాబామీద మట్టిపోసి మొక్కలు పెంచడం ఓ పద్ధతి అయితే కుండీల్లో మొక్కలుంచి వాటిని డాబా మీద అందంగా అమర్చడం మరోటి.

మీ ఇంటి ముందున్న కాస్త స్థలంలో క్రీపర్లు పాతి, పందిరి అల్లండి. మీకిష్టమైన తీగలను మేడమీదకు పాకించొచ్చు. ఓ సొంత గూడు కోసం పొదుపు చేసుకొని కొత్తగా ఇల్లు కట్టించుకుంటున్నారా? అయితే మీరు బిల్డింగ్ ఇంజనీరుతో ముందుగా ఈ విషయం చెప్పాలి. క్రీపర్లు పాతడానికి, డాబాపైన మొక్కలు పెంచుకోవడానికి అనువైన ఏర్పాట్లుచేయడానికి అవకాశముంటుంది. మీరిప్పటికే ఇల్లు కట్టించుకున్నారా? డాబాపైన మట్టిపోసి మొక్కలు పెంచాలనుకుంటున్నారా? అయితే ముందుగా ఓ ప్లాస్టిక్ షీట్వేసి దాని మీద మట్టిపోయండి. చుట్టూ ఇటుకలను పేర్చితే మట్టి చుట్టు పక్కలకి రాదు.

## నల్లమట్టే మేలైంది...

మొక్కలు నల్లమట్టిలో బాగా పెరుగుతాయి. దీనికి ఆవుపేడ, ఎర్రమట్టి కొంచెం ఇసుక కలుపుకోవాలి. పూలమొక్కలు, కొత్తిమీర, టమాట, వంగ, మిరప వంటి కూరగాయలు పెంచవచ్చు. క్రోటన్లు పెంచొచ్చు. వీటికి నీళ్లుపోసేటప్పుడు ఆకుల మీద కొంచెం నీళ్లు చిలకరిస్తుండాలి. నెలకొకసారి నీట్గా కట్ చేస్తుండాలి. సబ్బునీళ్లల్లో ఓ పదిచుక్కలు కిరోసిన్ కలిపి పెస్టిసైడ్గా వాడుకోవచ్చు. ఇతరత్రా ఎరువులు వేసే ముందు చేతులకు తొడుగులు తప్పనిసరిగా ధరించాలి.

## రసాయనాలు వాడుతున్నారా?

వీటినెక్కడ ఉంచుతున్నారు? మంచినీటి బాటిల్స్లోనా? పొరబాటున కూడా అలా చేయకండి. మీ పిల్లలు మంచినీళ్లనుకుని తాగేయొచ్చు. ఒక వేళ అలాంటి బాటిల్స్లోనే ఉంచవలసి వస్తే వాటిపై లేబుల్ అతికించండి. పిల్లలకి దూరంగా ఉంచండి. మూత తీసేటప్పుడు శరీరానికి, కళ్లకు దగ్గరగా పెట్టుకుని తీయకండి. చెట్లు త్వరగా పెరగాలని ఎక్కువ రసాయనాన్ని ఉపయోగిస్తున్నారా? దీని వల్ల అనుకున్న ఫలితం రాదు సరికదా ఒక్కోసారి దీనివల్ల ప్రమాదాలు ఎదురవ్వచ్చు. బాటిల్ మీద సూచనల ప్రకారమే వీటినుపయోగించాలి. అప్పుడే మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతాయి. వాటి పరిసరాల్లోనే ఉండే మనమూ ఆహ్లాదంగా ఉండొచ్చు. ✽

నేర్చుకుందాం...రా!

అగస్త్యరాజు లక్ష్మీ సూర్యకళ
✆ : 040-55889954

# పెయింటింగ్‌తో జరీ బుటా సోకు

ఈ వారం మనం నేత చీరలు అంటే జరీ అంచులు ఉన్నవి, అంచులు లేనటువంటి చీరలపై పెయింటింగ్ గురించి చూద్దాం. వెంకటగిరి, పేటేరు, కొత్తకోట, మంగళగిరి, నారాయణపేట, మొదలైన చీరలకు మరియు పట్టు చీరలకు కూడా పెయింటింగ్ ఎలా చేయవచ్చో, ఎలా చేస్తే వాటికి ఎలిగెంట్ లుక్ (ఆకర్షణీయమైన) వస్తుందో తెలుసుకుందాం.

"ఏమిటీ జరీ చీరలా ? మనం ఏమి కట్టుకుంటాం" అని పెదవి విరవవలసిన పని లేదండి ఈ రోజుల్లో! చిన్నా... పెద్ద, అందరూ అన్ని రకాల చీరలను ధరించడం ఫ్యాషన్ అయిపోయింది. మన చేతులతో మనం డిజైన్ చేసుకొని కట్టుకోవడంలో ఉండే ఆనందమే వేరు. మరి ఇంకా ఎందుకు ఆలస్యం, తియ్యండి. బీరువాలో చీరలన్నింటి పని పడదాం.

ఇంక పెయింటింగ్ చెయ్యడానికి ఏవేమి కావాలో తెలుసుకుందాం. దీనికి రకరకాల కలర్స్ అవసరం లేదండి. మనకున్న చీరకి అంచు సిల్వర్ కలర్ అయితే సిల్వర్. గోల్డ్ కలర్ అంచు అయితే గోల్డ్ కలర్ ఉపయోగిస్తే మనం చేసిన పెయింటింగ్ కూడా జరీ బుటా లాగానే కనిపిస్తుంది. చూడగానే చాలా ఖరీదైన చీరలాగా కనిపిస్తుంది. జరీ బూటా ఉన్న చీరల ధరలు ఎంత ఎక్కువగా ఉంటాయో మనకు తెలిసినదే కదా !

మరి ఏ రకం డిజైన్ వేస్తే బావుంటుందో అనేగా మీ సందేహం. వెరీ సింపుల్. మనం చీర అంచుని గనక గమనించినట్లైతే అందులో హంసలో , పువ్వులో (పద్మాలు, ఆకారం), నెమళ్ళో ఉంటాయి.. వాటినే మనం చీర అంతా డిఫరెంట్ పాట్రన్స్‌లో వేసుకుంటే బావుంటుంది. అంటే అంచుకు కొంచెం పై నుంచి మొదలు పెట్టి మధ్య చుక్కలా వేసుకోవచ్చు. లేదా డైమండ్ షేప్‌లోనో, లైదా ట్రయాంగిల్ షేప్‌లోనో వేసుకోవచ్చు. ఇంకా అందరిలో డిఫరెంట్‌గా ఉండాలంటే వీటి మీద కూడా మనకు నచ్చిన ప్రకృతి దృశ్యాలో, అమ్మాయి బొమ్మలో ఏవైనా సరే వేసి చూడండి. ఆ తరువాత మీకే తెలుస్తుంది. మరి బోలెడన్ని సరికొత్త విషయాలతో వచ్చేవారం కలుద్దాం. బై.

*







**"నల్లరంగు చెవి ఉన్న తెల్లటి గుర్రాలు ఎనిమిది వందలు నాకు గురుదక్షిణగా కావాలి" అన్న**

సీరియల్

**మూలం : అనుపమా నిరంజన**

**అనుసరణ : వి. నాగరత్న**

**గత వారం కథలో....**
**గురుదక్షిణ ఇస్తానన్న గాలవుణ్ణి వింత కోరిక అడిగాడు విశ్వా మిత్రుడు. దాని వెనుక ఏదో పరమార్థం వుండబట్టే అలా అడిగాడని సరిపుచ్చుకొని గురు దక్షిణకు కావాల్సిన ధనం కోసం యయాతి మహారాజు కొలువుకి బయలు దేరాడు.**

---

**(3 వ భాగం)**

గాలవుడు రాజభవనాన్ని పరికించి చూస్తూ దగ్గరగా వచ్చి కుడివైపునున్న ద్వారపాలకుణ్ని ఉద్దేశించి "నేను విశ్వామిత్రులవారి శిష్యుణ్ని.. యయాతి మహారాజుగారి దర్శనంకోసం వచ్చాను" అన్నాడు.

"నమస్కారం మునివర్యా, రాజుగారేమంటారో లోనికెళ్ళి కనుక్కొచ్చి చెప్తాను" అని భవనంలోనికి పరుగులాంటి నడకతో వెళ్ళాడు.

'ఇన్ని ప్రయాసలుపడి వచ్చానుగానీ ఇంతకీ రాజు ఏమంటాడో, తన కోరికను మన్నించి గుర్రాలు వెంటనే ఇస్తే బాగుండును' అనుకుంటూ పక్కనున్న విశాలమైన అరుగుమీద కూర్చున్నాడు గాలవుడు.

వెళ్ళినంత వేగంగా తిరిగొచ్చిన ద్వారపాలకుడు "రాజుగారు రమ్మన్నారండీ" అంటూ గాలవుణ్ని వెంటబెట్టుకుని తీసికెళ్ళాడు.

గాలవుడు యయాతిరాజుకు నమస్కరించగానే ఆయన గౌరవపూర్వకంగా లేచి ఎదురుగా నగిషీలు చెక్కి అందంగా ఉన్న ఆసనంలో కూర్చోమని సైగచేసి, తానూ కూర్చున్నాడు.

పూలతలున్న చక్కటి అందమైన బంగారుగ్లాసులో దాసీ పండ్లరసం తెచ్చిచ్చింది.

"మహారాజా, నేను విశ్వామిత్రులవారి ప్రియశిష్యుణ్ని శాస్త్రాలన్నీ చదువుకున్నాను. నా పేరు గాలవుడు. మిమ్మల్నో కోరిక కోరదలచి వచ్చాను" అన్నాడు.

"సందేహం లేకుండా అదేమిటో చెప్పండి, తప్పక ఇస్తానని ఇప్పుడే మాటిస్తున్నాను"

గాలవుడు తన గురుదక్షిణ వ్యవహారాన్నంతా తెలియజేసి "గరుత్మంతులవారు మీ దానగుణాన్ని ఎంతగానో మెచ్చుకున్నారండీ.. ఇక్కడికెళ్తే కోరిక నెరవేరుతుందని పదేపదే చెప్పారాయన" అంటూ ముందరికాళ్ళకు బంధాలేస్తూ 'తన క్లిష్టమైన కోరికను తీర్చకతప్పదని' ధ్వనించేలా తెలివిగా మాట్లాడాడు.

'ఏదో కొన్ని ఆవులో, కొంత బంగారవో కోరతాడనుకుంటే ఇదేమిటిలా అడిగాడు? తనదగ్గరున్న వేల గుర్రాల్లో నల్లటి చెవులున్న తెల్లటి

# మాధవి

**గురువుగారి ఆ కోరికను ఆ శిష్యుడెలా తీర్చాడో ఈ సీరియల్‌లో చదువుతున్నారు.**

గుర్రాలు రెండొందలు ఉన్నాయి. ఇపుడేం చేయాలి? ఇచ్చినమాట తప్పితే ఇంకేమన్నా ఉందా, అందులో రుషిపుంగవుడితో' అనుకుని నివ్వెరపోయాడు యయాతి. అయితే తన వ్యాకులపాటును ఏమాత్రమూ ముఖంలో కనపడనీయకుండా జాగ్రత్తపడ్డాడు.

రాజు మౌనంగా వుండటం చూసిన గాలవుడు "ఏమిటి రాజా, ఆలోచిస్తున్నారు? నేను చెప్పినటువంటి గుర్రాలు మీ దగ్గరుంటే ఇవ్వండి. లేదంటే అలాంటివి కొనుక్కోడానికి అవసరమైన ధనం ఇవ్వండి" అన్నాడు గాలవుడు.

యయాతి తల వంకించాడేగానీ సమాధానం చెప్పలేదు. 'శత్రురాజులతో యుద్ధాలు, తరువాత యజ్ఞాలు చేయడంవల్ల ధనాగారం అంతా ఖాళీ అయింది. అందుకే మాధవి స్వయంవరం కూడా వాయిదా వేశాను. ఇలాంటి సమయంలో పెద్దమొత్తంలో సహాయం చేయడం కష్టం. ఏంచేయాలిప్పుడు?' అనుకున్నాడు.

'రాజా, పోనీ మీవల్ల కాదంటే చెప్పండి. నేనేం కోపంతెచ్చుకోను. ఇంకో రాజు దగ్గరికెళ్తాను" అన్నాడు గాలవుడు.

అది రాజుకు రెండురకాలుగా అవమానం. మొదటిది కోరిక తీరుస్తానని తొందరపాటుతో మాటిచ్చేశాడు, ఇపుడు తప్పితే చులకనౌతాడు. రెండోది తాను తీర్చలేని కోరిక ఇతర రాజులెవరో తీర్చారంటే కూడా చిన్నతనమే. కనుక ఇతనిని ఒట్టిచేతులతో పంపకూడదు, ఏంచేయాలో నెమ్మదిగా ఆలోచిద్దాం అనుకుని, "గాలవమునీ, నేను సైనికాధికారిని పిలిపించి అటువంటి గుర్రాల గురించి కనుక్కుంటాను. ఈలోపు మీరు భోజనంచేసి విశ్రాంతి తీసుకోండి" అంటూ పరివారాన్ని పిలిచి అతనికి పంచభక్ష్య పరమాన్నాలతో భోజనం వడ్డించి, ఆనక పట్టుపరుపులున్న మందిరంలో పడక ఏర్పాటు చేయమని పురమాయించాడు.

గాలవుడిని వంపి యయాతి అంతఃపురం చేరాడు.

మధువు సేవిన్తూ గుర్రాలగురించే ఆలోచించాడు. 'గాలవుడు అడిగిన రకపు గుర్రాలు రెండొందలు ఇచ్చినా తక్కిన ఆరొందల మాటేమిటి? ఈ ప్రత్యేకజాతి అశ్వాల ధర చాలా ఎక్కువ. ఇప్పటికిప్పుడు వాటికి లెక్కగట్టి ధనం రూపంలో ఇవ్వాలన్నా కష్టమే. పైగా ఎలాగోలా డబ్బు ఏర్పాటుచేసినా, ఈ బ్రాహ్మడు అరణ్యమార్గంలో ప్రయాణంచేన్తూ దొంగలబారినపడి దాన్నంతా పోగొట్టుకోగల్లడు. అప్పుడు తాను ఇచ్చి కూడా ఇవ్వనట్లే అవుతుంది. అందువల్ల ధనం లాభంలేదు. మరి, ఇంకేమిస్తే అందుకు సరిసమానమౌతుంది?' అని తీవ్రంగా యోచిస్తుంటే మెదడులో ఒక మెరుపు మెరిసినట్లయింది.

కూతురు మాధవి స్ఫురణకొచ్చింది. కళ్ళు చెదిరే అందం మాధవిది. ఆమెనే గాలవుడికి దానంగా ఇస్తే సరి, మురిసి ముగ్ధుడైపోతాడు. తక్కిన ఆరొందల గుర్రాలు ఇవ్వలేదని తనకు, తీసుకోలేదని అతనికి కూడా బాధుండదు. ప్రపంచంలో పురుషుడికి అత్యంత ఇష్టమైంది స్త్రీసౌఖ్యం. పైగా ఆమె సౌందర్యరాశి ఐనప్పుడు ఇక ఆ ఆనందానికి అంతుండదు. ఇది ఎవరూ కాదనలేని సత్యం అనుకునేసరికి యయాతి పెదవులమీదికి చిరునవ్వు ఎగురుకుంటూ వచ్చిచేరింది. కానీ మరుక్షణం సందిగ్ధతతో భృకుటి చిట్లించాడు. వంటిమీద నారవస్త్రం, తలపైన పిలక తప్ప మరేంలేని ఒక మునికి అప్పగించడం న్యాయమా?! నకల సౌఖ్యాలూ, రాజభోగాలూ అనుభవించిన మాధవి ఆ పేద బ్రాహ్మడితో కలసి జీవించగలదా?

అంతలోనే కూతురిమీద కోపం పొంగుకొచ్చింది. ఆ దౌర్భాగ్యురాలి గురించి జాలివడాల్సిందేమీలేదు. వుడుతూనే తల్లిని పొట్టనపెట్టుకున్న అపశకునపక్షి. అందుకేగా మాధవి అంటే తనకు వల్లమాలిన కోపం. దాని నీడను కూడా తాను సహించలేడు. కాకపోతే కూతురై అఘోరించినందుకు స్వయంవరం ఏర్పాటుచేసి పెళ్ళిచేసి పంపాలనుకున్నాడు. ఇప్పుడు గనుక ఈ మునికి ఇచ్చేస్తే అటు కన్యాదానం చేసిన ఫలితం దక్కుతుంది. ఇటు వ్యయప్రయాసలకోర్చి పెళ్ళిచేయాల్సిన బాధ్యతా తప్పుతుంది.

అయితే ఇందుకు మాధవి ఒప్పుకుంటుందా? ఆమె అంగీకారంతో తనకేం సంబంధం? ఒక ఆడపిల్ల మాటక్కూడా విలువిస్తే అయినట్లే. రేపు కుక్కలు, నక్కలూ కూడా తమ మాట వినమంటాయి. ఇక ప్రజలు, తోటిరాజులు సొంతకూతుర్నే దానం చేసినందుకు తన గొప్పతనాన్ని వేయినోళ్ళతో పొగుడుతారు అనుకునేసరికి యయాతి ఆనందానికి అవధుల్లేకుండాపోయాయి.

**ఈ బ్రాహ్మడు అరణ్యమార్గంలో ప్రయాణంచేన్తూ దొంగలబారినపడి దాన్నంతా పోగొట్టుకోగలడు. అప్పుడు తాను ఇచ్చి కూడా ఇవ్వనట్లే అవుతుంది. అందువల్ల ధనం లాభంలేదు. మరి, ఇంకేమిస్తే అందుకు సరిసమానమౌతుంది?' అని తీవ్రంగా యోచిస్తుంటే మెదడులో ఒక మెరుపు మెరిసినట్లయింది. కూతురు మాధవి స్ఫురణకొచ్చింది. ఆమెనే గాలవుడికి దానంగా ఇస్తే సరి, మురిసి ముగ్ధుడైపోతాడు.**

"ఎంతసేపటికీ మధువు తాగుతూ ఓలలాడటమేనా, నాతో ముచ్చటించేదేమైనా ఉందా?" అంది దేవయాని ఎదురుగా వున్న ఆసనంమీద కూర్చుంటూ.

"అయ్యో దేవయానీ, నువ్వు నా ముద్దుల భార్యవి... నీతో చెప్పకుండా ఉంటానా, అందులో ఇంత ముఖ్య విషయం" అంటూ తన ఉద్దేశాన్ని క్లుప్తంగా చెప్పాడు. దేవయానికైతే రెట్టింపు సంతోషం కలిగింది. కానీ దాన్ని కప్పిపుచ్చుకుంటూ "ఇది ఎంతవరకూ ఆచరణసాధ్యం?" అంది.

"ఇందులో అసాధ్యం ఏముంది? పోనీ, పద్ధతి కాదంటావా?"

దేవయాని గబుక్కున ఉలిక్కిపడింది. అతడు ఎక్కడ తన నిర్ణయాన్ని మార్చేసుకుంటాడోనని భయపడి "పద్ధతి కాదని నేనెలా అంటాను రాజా?! అన్ని దానాల్లోకీ కన్యాదానం గొప్పదంటారు. మాధవి మీ కూతురే కనుక మీకు ఇచ్చే హక్కు ఉంది. కాకపోతే మాధవి, ఆమెని పెంచిన అవ్వ ఒప్పుకుంటారా అని..." అని నసిగింది.

"అంటే నా మాటనే ధిక్కరిస్తారనుకుంటున్నావా? వాళ్ళిద్దరికీ అంత ధైర్యమా?"

ఆ మాటకు లోలోపల చాలా సంతోషిస్తూ "మీ ఆలోచన అపూర్వంగా వుంది. గాలవుడిని సంతోషపెట్టడమేగాక పెళ్ళిచేసి రాజ్యంలో సగమో, కొంతో ఇవ్వాల్సిన భారం తప్పుతుంది" అంది దేవయాని.

యయాతి సంతోషాతిశయంతో తల పంకించాడు.

"అయితే రాజా, ఒక్కమాట... ఈ నిర్ణయం మీదేనని మర్చిపోవద్దు. రేపెవరైనా సవతితల్లి గనుక అలాచేసిందని నాపైన నెపం వోపితే మాత్రం వూరుకోను" అంది దేవయాని రాగంతీస్తూ.

"నువ్వు చాలా గడసరివి దేవయానీ" అన్నాడు యయాతి మత్తుగా.

"మీకంటేనా?" అంది దేవయాని మెత్తగా.

**ఇంకా వుంది.**

**బీపీ**

**మంత్రి :** అధికారంలోకి రాకముందు ధర్నాలు, సమ్మెలు రాస్తారోకోలు చేయాలనిపిస్తుంది... వచ్చాక వాటిని చేసే వాళ్ళని చూస్తే విపరీతమైన కోపం వస్తోంది... ఏం చేస్తే ఈ బీపీ కంట్రోల్ అవుతుంది డాక్టర్ ?

**డాక్టర్ :** అదంతే లేండి.... ఈ జబ్బు అధికారం పోయేవరకూ తగ్గదు.

**తనను దానంగా ఓ ముని కుమారుడికి ఇచ్చేస్తుంటే మాధవి ఏమన్నది ? గుర్రాలనో అవి కొనుక్కోను ధనమో అడిగితే రాకుమారిని దానంగా ఇస్తుంటే గాలవుడు ఏమన్నాడు ? పెంచిన అవ్వ ఏమన్నది ?.... వచ్చే సంచికలో....**

క్యాంపస్ ఛాట్

శంకర్.యు.టి.

# బీ మ్యాన్లీ... హావ్ హేండ్సమ్ క్రీమ్స్

అది మామూలు జనరల్ సిటీబస్సే అయినా ఉదయం తొమ్మిది గంటల సమయాన ఆ బస్సు ఓ కాలేజీ బస్సులా కిక్కిరిసింది. హైద రాబాద్ నారాయణగూడాలోని అరోరా కాలేజీ స్టూడెంట్ గైస్‌తో నిండింది. లోపల ఖాళీ ఉన్నా డోర్ వద్ద ఫుట్‌బోర్డ్ మీదే వేలాడుతూ... అదో ఎడ్వంచరస్‌లా...థ్రిల్‌గా...ప్రతీరోజు అదే సీన్.

ఎంత రద్దీగా ఉన్నా తన క్రాఫ్, ఫేస్ పాడవ్వకుండా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడొక విద్యార్థి. అతని పేరు సతీష్. నారాయణగూడా అరోరా కాలేజీ బిజెడ్‌సి బియస్సీ స్టూడెంటతను. అతని ముఖం కాంతివంతంగానే కాదు...కొద్దిగా దగ్గిరగా నిలబడ్డవాళ్లకు సువాసనలూ వెదజల్లుతోంది.

"యస్...వుయ్ ద గైస్ ఆర్ హేండ్‌సమ్" అని బల్ల గుద్దినట్లు అన్నాడు నేనడిగినదానికి. ఏం ఆడపిల్లలు హేండ్‌సమ్ కాదా అని రెట్టిస్తే...జవాబు అతన్నించి కంటే అదే బస్సులో ఉన్న అతని కాలేజీ మేట్స్ నుంచి హుషారైన రకరకాల స్వరరాగాలతో పాటు "నో నో నెవ్వర్...గాల్స్ ఆర్ ఫెయిర్ అండ్ లవ్లీ ఓన్లీ...వుయ్ ద గైస్ ఆర్ ఫెయిర్ అండ్ హేండ్‌సమ్" అంటూ మరింత హుషారయ్యారు.

వాళ్లలో అంత హుషారెనుక ఇటీవలి ఓ ప్రకటన ఇచ్చిన కిక్ "ఇకపై మీరు మహిళల క్రీములు వాడక్కర్లేదు. పురుషుల చర్మ సౌందర్యానికి ప్రత్యేకక్రీమ్ ప్రవేశపెడుతున్నాం. ఇకపై మీరు నల్లగా ఉన్నామని నక్కినక్కి తిరగనక్కర్లేదు" అని కాలేజీ యూత్‌ను ఊరించేలా వ్యాపారప్రకటన వచ్చింది. అంటే నలుపురంగు మంచిదికాదు నల్లగా ఉన్నవాళ్లు నక్కినక్కి తిరగాల్సిన వాళ్లని చెప్పడమే ఇంతకీ అందంగా ఉండటమంటే తెల్లకాగితంలా తళతళలాడటమేనా...ఎర్రగాబుర్రగా జాంపండులాగుండటమేనా!?

మన క్యాంపస్ యంగ్స్ ఏమంటారో చూద్దాం. "...వుయ్ డోన్ట్ నో యార్...మాలో చాలా మందికి గాల్‌ఫ్రెండ్స్ ఉండాలని కోరుకుంటాం. అది స్టేటస్ అని కొందరికనిపిస్తుంది. థ్రిల్లని కొందరికనిపిస్తుంది. ఎవరి సంగతో నాకెందుకు ఐ వాంట్ ఏ వైట్‌ఛాప్ యంగీ...లాంగ్ హేర్ టైటెడ్ యాజ్ వాల్జెడ. బట్ ఐ వాజ్ జస్ట్ బ్లాకిష్. సో ఐ వాంట్ ఎనీ క్రీమ్ టు ఛేంజ్ మై కలర్. దట్సాల్." అన్నాడు.

సతీష్ ద యంగ్‌ఫెలో మరీ అంత తెలుపు కాదు. అలాగని నలుపూ కాదు. మనందరం సహజంగా ఉంటామే...చామనఛాయ...అలాగే ఉన్నాడు. కానీ అతని మనసులో తనెందుకో ఇంకా తెల్లగా ఉంటే బావుండు అనేది ఉంది. ఇలా చాలామంది యువకులకు, వాళ్లకేనేంటి...యువతులకు కూడా తామింకా తెల్లగానో...ఎర్రగానో ఉండాలనే ఉంటుంది. ఇలా అనిపించేదాన్ని మరింతగా రెట్టింపుచేసేవిగా టీవీలు, పేపర్లలో వచ్చే యాడ్ కాన్సెప్ట్‌లు ఉంటాయి. "తెల్లగా అందంగా ఉండండి. దాక్కుంటూ వెళ్లనక్కర్లేదు" అని ప్రకటనదారులు ఎంచక్కా ఎర్రెర్రటి స్ట్రిప్ బ్యాక్‌డ్రాప్‌గా వేసి మరీ పెట్టాక సతీషేంటి...అలాంటివారందరూ ఎలా ఎట్రాక్ట్ అవుతారో చెప్పక్కర్లేదు. *

మొట్టమొదటిసారిగా పురుషులకు ప్రత్యేకంగా తయారుచేయబడిన ఫెయిర్‌నెస్ క్రీమ్

చాలామంది యువకులకు, వాళ్లకేనేంటి...యువతులకు కూడా తామింకా తెల్లగానో...ఎర్రగానో ఉండాలనే ఉంటుంది. ఇలా అనిపించేదాన్ని మరింతగా రెట్టింపుచేసేలా టీవీలు, పేపర్లలో వచ్చే యాడ్ కాన్సెప్ట్‌లు ఉంటాయి.

హే పీ మ్యా న్

ఇల్లంతా ఇంత గందరగోళంగా అల్లకల్లోలంగా ఉన్నా ఆనందంగా పాటలు పాడుకుంటూ డాన్సు చేస్తున్నాడు. ఇంతకీ ఏం పని చేస్తారు. మీ వారు ?

సీఎం పేషీలో... ఆయన ప్రభావం ఉంది లెండి !

## సినిమా కబుర్లు

చందు

**స్నేహ పాఠకులతో సీనియర్ నటులు గుమ్మడి గత రెండు వారాలుగా సంభాషిస్తున్నారు. వారు చెబుతున్న సినిమా కబుర్లు ఆఖరి భాగంలో అగ్ర నటులకు తనకు మధ్య చోటు చేసుకున్న కొన్ని చేదు, తీపి అనుభూతులను మన ముందుంచుతున్నారు.**

# అపార్థాలతో దూరమైనా...

**యన్.టి.ఆర్,** నేను ప్రాణ స్నేహితుల్లా మెలిగే వాళ్లం. మేమిద్దరం మద్రాసులో టి.నగర్ నుండి మౌంట్ రోడ్డు వరకూ నడుచుకుంటూ వెళ్ళి టీ తాగేవాళ్ళం. అంతటి చక్కటి అనుబంధం మాది చిత్రరంగంలో యన్.టి.ఆర్., ఎ.ఎన్.ఆర్. ప్రవేశంతో కథానాయకుని ప్రాధాన్యత పెరిగింది. నటనా వైభవంతో వారు ప్రజాభిమానాన్ని అపారంగా చూరగొని, ప్రేక్షకుల హృదయాల్లో శాశ్వత స్థానాన్ని ఏర్పరచుకున్నారు. దాని ఫలితంగా యన్.టి.ఆర్., ఎ.ఎన్.ఆర్ అభిమాన సంఘాలు రాష్ట్రం నలుమూలలా వ్యాపించాయి. కథానాయకులు అన్యోన్యంగా ఉన్నా అభిమాన సంఘాల్లో అసూయాద్వేషాలు పెచ్చుపెరిగాయి. అక్కడక్కడ ఘర్షణలు చెలరేగాయి. నాగేశ్వరరావు మకాంను హైదరాబాద్‌కు మార్చేశారు. ఆయనతో చిత్రాలు నిర్మించే నిర్మాతలందరూ హైదరాబాద్ వచ్చేసిన తరుణమది. దీంతో నిర్మాతల్లో రెండు వర్గాలు ఏర్పడే పరిస్థితి దాపురించింది. అక్కినేని, నా కాంబినేషన్‌లో, యన్.టి.ఆర్., యస్.వి రంగారావు కాంబినేషన్‌లో ఎక్కువ చిత్రాలు వస్తుండేవి. నాగేశ్వరరావుతో ఎక్కువగా చిత్రాలు నిర్మించే సంస్థలు హైదరాబాద్‌లోనే షూటింగ్ చేయడంతో నేను నెలకు 20 రోజులు ఇక్కడే ఉండేవాడ్ని.

చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కు మారడం రామారావుకు ఇష్టం లేదనే అపవాదు ఆయనపై పడింది. దీంతో ఎ.ఎన్.ఆర్ ఫ్యాన్స్ రామారావు పోస్టర్లను పాడుచేశారు. దీని వెనుక నాగేశ్వరరావు హస్తం ఉందనే పుకార్లు వ్యాపించాయి. వీటిని ఆసరాగా తీసుకుని వారివారి స్వప్రయోజనాల కోసం కొందరు పెద్దలు ఆ అగ్ర నటుల మధ్య అగ్నికి ఆజ్యం పోశారు.

ఇటువంటి తరుణంలో నేనొక సంఘటనతో అపార్థానికి గురయ్యాను. సారథీ స్టూడియోలో నేనూ, నాగేశ్వరరావు షూటింగ్‌లో ఉన్నప్పుడు అప్పటి రెవెన్యూ శాఖమాత్యులు మర్రి చెన్నారెడ్డిగారు హైదరాబాద్‌లో ఫిలిం పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను మాట్లాడటానికి వచ్చారు. మేం ముగ్గురం కలసి ఇప్పటి బ్రహ్మానందరెడ్డి పార్క్ స్థలాన్ని పరిశీలించాము. ఇక్కడి సినిమా షెడ్యూల్ పూర్తవడంతో రామారావుగారి చిత్రంలో నటించడానికి మద్రాస్ వెళ్లాను. మేమిద్దరం మేకప్ రూంలో కలిశాం. 'ఏమిటి హైదరాబాద్ విశేషాలు' అని అడిగారు. చెన్నారెడ్డిగారి సమక్షంలో జరిగిన విషయాలను చెప్పాను. ఆయన ఒక్కసారిగా ఆగ్రహంతో 'నా ప్రమేయం లేకుండా హైదరాబాద్‌లో సినిమా పరిశ్రమను అభివృద్ధి చేయాలనుకుంటున్నారా' అంటూ తిట్టడం మొదలుపెట్టారు. ఈ పరిణామంతో నివ్వెరపోయాను. 'నేనంటే ఎంతో ఆప్యాయంగా ఉండే రామారావుగారు, వేషాలు లేక మద్రాసు వదిలి ఇంటికి వెళతానంటే వద్దు, ఉండండని వేషాలిచ్చి ప్రోత్సహించిన రామారావుగారు ఈ విధంగా ప్రవర్తించారేమిటని' ఆలోచించాను. ఈ సంఘటనతో ఆరు సంవత్సరాలపాటు ఆయన చిత్రాల్లో నటించే అవకాశం రాలేదు.

మా ఇద్దరి మధ్య దూరం ఎక్కువైనా మా కుంటుంబాల్లోని ఆడవారి మీద ఆ ప్రభావం లేదు. ఆడవాళ్ళ మధ్య రాకపోకలు సాగాయి. రామారావుగారి మాతృమూర్తి నా శ్రీమతితో 'ఏమమ్మా కోడలా అబ్బాయిని చూసి చాలా రోజులైంది. కనీసం నన్ను చూడడానికైనా రావచ్చుగా! అని బాధ పడ్డారు. ఆ విషయం తెలిసి రామారావుగారు లేని సమయంలో వెళ్ళి ఆమెను చూసి వచ్చాను.

కొంతకాలం అగ్ర హీరోల మధ్య అగాధం పెరిగినా కాలమహిమ వల్ల వారు ఒక సందర్భంలో కలుసుకుని మంచీ చెడ్డా మాట్లాడుకున్నారు. దీంతో అసలు విషయాలు బయటి కొచ్చాయి. ఈ గొడవలకు ఎవరు ఆజ్యం పోశారో పరస్పరం తెలుసుకున్నారు. దీంతో రామారావుగారికి నామీదున్న అపోహ తొలగిపోయింది. ఆ తరువాత ఆయన సొంత చిత్రంలో ఒక అతిథి పాత్రను పోషించాను. రెండోరోజు షూటింగ్ పూర్తయిన తర్వాత నేను వెళ్ళొస్తానంటే, ఒక కవరులో డబ్బుంచి ఇవ్వబోయారు. వద్దండీ అన్నాను. ఆయన ఐదు నిముషాలపాటు కళ్ళు మూసుకుని మాట్లాడలేదు. బహుశా అపార్థాల అనంతరం జరిగిన సంఘటనలు గుర్తొచ్చి ఉంటాయి. ఆయన కళ్ళు చెమ్మగిల్లడం చూసి నేనూ కన్నీటి పర్యంతమయ్యాను.

✻

# బాలనేస్తాలు

## 10.7.05 కు సరైన సమాధానం రాసినవారు

ఎస్.తేరోజ, బి.నాగలక్ష్మి, 10వ తరగతి, బిసి గరల్స్ హాస్టల్, సూర్యాపేట. ఎం.సబియా, 8వ తరగతి, బండిమెట్ట హైస్కూల్, కర్నూల్. తన్నీరు సాయిగణేష్, 3వ తరగతి, దంసలాపురం కాలనీ, ఖమ్మం. టి.ఎన్.వెన్నెల, 3వ తరగతి, లిటిల్‌ఫ్లవర్ స్కూల్, నర్సారావుపేట్, గుంటూరు. నడుపూరు మల్లయ్య, 8వ తరగతి ఎం పి ఇ స్కూల్,తులాసపురం, సోంపేట, శ్రీకాకుళం. మేడపాటి శశికళ, 4వ తరగతి, బ్రాహ్మణ చెరువు, పెనుమంత్ర, పశ్చిమగోదావరి. పి.సృష్టి ద్రావిడ్, 8వ తరగతి, పొన్నూరు, గుంటూరు. జె.గాయత్రి, నిర్మలాహైస్కూల్, పాండురంగాపురం, బల్లెపల్లి, ఖమ్మం. ఎం.అభిషేక్, 4వ తరగతి, ఎం.అవినాష్, 8వ తరగతి, కంచరాం, శ్రీకాకుళం. పి.వెంకటలక్ష్మి, 9వ తరగతి, ఎస్‌కెవిఆర్ గరల్స్ హైస్కూల్, పెనుగొండ. కాలువ శ్రీఅనూహ్య, 7వ తరగతి, బ్రాడీపేట, గుంటూరు. జి.సాయిభరత్‌రెడ్డి, మోదుకూరు, గుంటూరు. వి.రాజావంశీధర్, 8వ తరగతి, వి.సౌమ్య, 6వ తరగతి, ఈమని. బి.భరత్‌నాయక్, 6వ తరగతి, మధు విద్యాలయం, వైరా, ఖమ్మం. ఎన్.రుచికరెడ్డి, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి. ఎ.అనిల్, 7వ తరగతి, శ్రీచంద్రకాంత పబ్లిక్ స్కూల్, సోంపేట, శ్రీకాకుళం. అల్వాల రణధీర్, 7వ తరగతి, ఎపిఎస్‌డబ్లుఆర్ఎస్, మరిపెడ బంగ్లా, వరంగల్.

## వీరి వీరి గుమ్మడిపండు... వీరి పేరేమి?



హలో! ఈ వారం వీరి వీరి గుమ్మడి పండులో వచ్చినవారెవరో గుర్తుపట్టేశారా! అర్రే పిల్లలూ! పెద్ద సెలవులు వస్తే చాలు క్రికెట్‌బ్యాట్ పట్టుకుని బయలుదేరతారుకదా. ఈయనెవరో తెలీదా! తెలుసా! మరైతే... వెంటనే కార్డు తీసుకుని రాసి మాకు పంపండి. సరైన సమాధానమైతే మీ పేరు, తరగతి, ఊరు ప్రచురిస్తాం. ఓకేనా. ఈ పని ఇవాళే ఇప్పుడే చెయ్యాలని తెలుసుకదా.

మా చిరునామా: వీరి వీరి గుమ్మడిపండు, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్.

**17.7.05 సమాధానం:**
**నెల్సన్ మండేలా**

# రంగులు పులిమేద్దాం

హాయ్ నేస్తాలూ... పైన బొమ్మలో పాప ఏం చేస్తోంది? ఆ... ఎంచక్కా తోటపని చేస్తోంది. మీక్కూడా ఆ అలవాటు వుంటే మంచిదే. లేకపోతే ఇప్పటికైనా అలవాటుచేసుకోండే. మరి ఇంత మంచి విషయం తెలియచేసిన ఈ బొమ్మకు రంగులు వేసేద్దామా.



# ఏ రింగు తియ్యాలి?

నేస్తాలూ... పైన బొమ్మలో మూడు రింగులు వున్నాయికదా. అవి మూడూ ఒకదాంట్లో మరొకటి చిక్కుకుని వున్నట్టున్నాయి. ఒక్క రింగును తెరిచి మూటినీ విడదీయొచ్చు. అది ఏ రింగో చెప్పకోండి చూద్దాం.

# సరిచేయగలరా!

II—IIXII=I

చిన్నారులూ... పైన ఒక సమీకరణం వుందికదా. దాన్ని అగ్గిపుల్లలతో చేశార్లే. అసలు విషయం ఏంటంటే... ఇది తప్పు. ఒకే ఒక్క అగ్గిపుల్లను మార్చి దాన్ని సరిచేయాలి. ఎలాగో ఆలోచించండి.

### జవాబులు

**ఎన్ని వున్నాయి?**

ఎముకలు మొత్తం 12.

**ఆ ఆరు తేడాలేంటి?**

టోపీ పైన బెల్టు రింగు, అమ్మాయి కనుబొమ, తల వెంట్రుకలు, అమ్మాయి మిడ్డీ రంగు, చాకు చివర, టేబుల్ మీద వేసిన పట్టా.

**ఏ రింగు తియ్యాలి?**

పైన వున్న రింగును తీస్తే సరి. మిగతా రెండూ విడివిడిగానే వున్నాయి.

**సరిచేయగలరా?**

II—II/II=I

(2-2/2= 1)

# చిన్నారి చిత్రకారులు

పి.అన్వేష్,
4వ తరగతి,
చైతన్య
పబ్లిక్‌స్కూల్,
టంగుటూరు.



జి.రంగబాషు, 9వ తరగతి,
శ్రీ రాఘవేంద్ర హైస్కూల్, వేంపల్లె, కడప.



## ఆ ఆరు తేడాలేంటబ్బా!

## ఎన్ని వున్నాయి?



**హేయ్!** అది బిక్కూ అనే కుక్క వాళ్ల తోట. బిక్కూకి ఎముకలు కొరుక్కుంటూ ఆడుకోవడమంటే చాలా చాలా ఇష్టం. అందుకని ఆ ఇంటి యజమాని దానికి బోలెడన్ని ఎముకలు తెచ్చిచ్చాడు. అదిగో బొమ్మలో మీకు చాలా చోట్ల ఎముకలు కనిపించే వుంటాయి. అవునా!

మీరేం చెయ్యాలంటే... బిక్కూకి వాళ్ల యజమాని ఎన్ని ఎముకలు ఇచ్చాడో చెప్పాలి. ఎలాగబ్బా! అని ఆలోచిస్తున్నట్టున్నారే. ఏముందర్రా! వరుసగా ప్రతి ఎముక దగ్గరా 1...2...3... అని నెంబర్లు వేసుకుంటూ వెళ్లండి. ఎన్ని ఎముకలున్నాయో ఇట్టే తెలిసిపోతుంది.

అట్టమీది కథ

# అరచేతిలో టీవీ

**నాగసూరి వేణుగోపాల్**

ఆ మధ్య 'చక్రవాకం', 'కార్తీక దీపం' సీరియళ్లు వస్తున్నపుడు ఇళ్ళ బయట, వీధులు అలికిడి లేకుండా వున్నాయి. మహిళలు ఎంతో ఇష్టపడ్డ ఆ సీరియళ్లు చూడాలంటే మిగతా పనులు వదులుకుని, మిగతా ఛానళ్లు వదులుకుని టీవీ ముందు కూలబడక తప్పదు. పొరపాటున మరచిపోయారా... అంతే! జరిగిపోయిన కాలంలాగా సాగిపోయిన సీరియల్ మళ్లీ చూడ్డం సాధ్యంకాదు. ఈ కారణంగానే కుటుంబ సభ్యులను పట్టించుకోకుండా టీవీకి అతుక్కుపోతున్నారనే నింద భరించాల్సివస్తోంది. మరి దీనికి ప్రత్యామ్నాయం లేదా? పనిలోనో, ప్రయాణంలోనో, బంధువులఇంట్లోనో వుండిపోయినపుడు తప్పిపోయిన సీరియళ్ల భాగాలు చూడాలని వాళ్లకుండదా?

## మరందుకే... సెల్‌ఫోన్లో టీవీ ఛానల్!

ఎప్పుడయినా సరే, ఎక్కడయినా సరే... కావాలనుకున్న టీవీ ఛానల్ చూడగలిగితే ఎంత బాగుండు? ఇది సాధ్యమైతే, ఎంత ఉత్సాహం, ఎంత ఆనందం?! దూసుకువస్తున్న సాంకేతిక పరిణామాలు ఇవి సాధ్యమంటున్నాయి. కార్యాలయాల్లో, ఎయిర్‌పోర్టుల్లో, బస్సుల్లో, రైళ్లలో టీవీ ఛానళ్లు చూడవచ్చు. అలాగే ల్యాండ్‌ఫోన్, మొబైల్ ఫోన్ నుంచి, పర్సనల్ కంప్యూటర్ దాకా టీవీ ఛానళ్లు చూడొచ్చు. ఇది టీవీలు చూసేవాళ్లకూ, ఛానళ్ళు నిర్వాహకులకూ ఎంతో గొప్పగా అనిపిస్తోంది.

**" వదిన గారూ - ఓ గ్లాసుడు పంచదార యివ్వరూ ? రేపు బజారు నుంచి సరుకులు తెచ్చాక తిరిగిచ్చేస్తా ...!" అన్నట్లు "ఏవండి పిన్నిగారూ మా సర్వర్లోకి నాలుగు సినిమాలు వేసిపెట్టరూ... ఈ రోజు ఖాళీగా ఉన్నాం. చూసేస్తాం..." అని మాట్లాడుకునే రోజులు ఎంతో దూరంలో లేవు ! యిటువంటివి జరుగుతాయా... అని విస్తుబోయినా, సాంకేతిక విజ్ఞానం యింటింటికి అందిస్తున్న సౌకర్యాలవి !!!**

2005 జూన్ నాలుగవ వారంలో ఒక వార్త వచ్చింది. దేశంలోని అన్ని మొబైల్ సెల్‌ఫోన్ల సేవలు అందించే వారితో స్టార్ టీవీ చర్చలు జరుపుతుందన్న వార్త సంచలనమయ్యింది. ఎందుకు? 'క్యోన్‌కీ సాస్ భీ బహూ థీ" సీరియల్‌లో 24 నిమిషాల ఎపిసోడ్ కథను ఒక నిమిషానికి సంక్షిప్తంగా తయారు చేసి మొబైల్‌లో ఇస్తారట. దాన్ని మీరు చూడాలంటే కొంత ఖర్చవుతుంది. ఇది పావుపేజీ వార్తాంశాన్ని నాలుగు వాక్యాల్లో యివ్వడం లాంటిదని స్టార్ టీవీ, ప్రధాన కార్య నిర్వాహణాధికారి పీటర్ ముఖర్జీ అంటున్నారు. ఈ పోకడ ప్రపంచమంతటా సాగుతోంది. త్వరలో మన దేశంలోనూ కూడా ప్రవేశిస్తుందని ఆయన అభిప్రాయం. అలాగే ఒక నిమిషం వ్యవధి వుండే వార్తా బులెటిన్లను న్యూస్ ఛానల్స్ తయారు చేసి మొబైల్ ఫోన్లకు అందించవచ్చు. కాలంతో, ప్రదేశంతో సంబంధం లేకుండా టీవీ ఛానళ్ళ కార్యక్రమాలు చూడొచ్చు. ఆసియా ఖండంలో తొలిసారిగా సింగపూర్ టెలివిజన్ స్టేషన్ ఇటువంటి సేవలు ఇటీవలే ప్రారంభించింది. వచ్చే ఏడాదిలో ప్రసారమయ్యే 90 నిమిషాల రొమాంటిక్ కథతో తీసిన ఎపిసోడును మూడు నిమిషాల వ్యవధి గల ముప్పయి ఎపిసోడ్లుగా... కాదు కాదు "మొబిసోడ్లు"గా ప్రసారం చేయబోతోంది.

## మొబిసోడ్‌లా...అదేంటబ్బా...?!

టెలిఫోన్ లైన్, టీవీ ఛానల్‌ను అందించే వ్యవస్థగా మారడాన్ని 'ఐపి టీవీ' అంటారు. అంటే "ఇంటర్నెట్ ప్రొటోకాల్ టెలిఫోన్" అన్నమాట. స్థూలంగా చెప్పాలంటే టెలిఫోన్ అనేది బ్రాడ్ బాండ్ ఇంటర్‌నెట్ ద్వారా సెట్ టాప్ బాక్సుకు వెడుతుంది. అక్కడి నుంచి టెలిఫోన్ సెట్‌కు చేరుతుంది. దీనికి సంబంధించి గత పదేళ్ళలో చాలా రకాల ప్రయోగాలు చేశారు. ఇంతవరకు చిన్న దృశ్యాలు చేర్చగలిగినా, వాటిని కలపటం కష్టంగా వుండేది. అంతకుమించి టెక్నాలజీ ఖరీదైన వ్యవహారంగా వుండేది. సెల్‌ఫోన్ సేవలందించే సంస్థలు ఆసక్తి చూపలేదు. అయితే ఇప్పుడు సీన్ మారింది. ప్రస్తుతం ఐపిటీవీ జపాన్‌లో బాగా ప్రాచుర్యంలోకొచ్చింది. ప్రపంచంలో మిగతా చోట్ల ప్రచారంలోకొస్తోంది. బ్రిటన్‌లోని అతిపెద్ద టెలికం కంపెనీ "బిటి" ఇటీవల వినోదపు విభాగాన్ని ప్రారంభించింది. ఎందుకంటే ఆ కంపెనీ టెలిఫోన్ తీగల ద్వారా టెలివిజన్ దృశ్యాలను పంపాలనే ఉద్దేశంతో ఉంది. అలాగే గూగుల్, యాహూ వంటి ఇంటర్నెట్ కంపెనీలు "వీడియో సెర్చ్ ఇంజన్ల"ను తయారుచేసుకోవాలని ప్రయత్నిస్తున్నాయి.

ఇక్కడ వీడియో దృశ్యం అనేది డిజిటల్ డేటాగా పరిగణించబడుతుంది. ఇది సాధ్యమైనపుడు ఉపగ్రహం, కేబుల్ ద్వారానే ప్రసారం వెలువడడమే కాక, రాగి తీగలద్వారా, ఫైబర్ ఆప్టిక్ నెట్ వర్క్ ద్వారా, ఐఎస్‌పిలకూ ఇంటర్నెట్ పోర్టుల ద్వారా సాధ్యపడుతుంది. అందుకే టీవిని వెబ్ ద్వారా పంపడాన్ని 'ఇంటర్నెట్ ప్రొటోకాల్ టెలివిజన్ (ఐపిటివీ)" అంటున్నారు. అదండీ ఈ మొబిసోడ్ కథా కమామిషూ!

### ఇకపై డ్రాయింగ్‌రూం కాదు

కాని ఇప్పుడు టీవీని ప్రధానంగా డ్రాయింగ్ రూం నుంచే చూస్తాం. అందుకే మిగతా పనులు చెడిపోతూ వుంటాయి. నేడు స్పెక్ట్రమ్‌లో అదనపు బ్రాండ్ విడ్త్ సాధ్యపడటంతో మరికొన్ని అద్భుతాలు సాధ్యమవుతున్నాయి. ఇంటరాక్టివ్ టెలివిజన్ వస్తే వీక్షకులు మీటనొక్కి రెండు మూడు ఛానళ్లు ఒకేసారి చూడవచ్చు. అంటే ఒకదాన్లో పజిల్‌లో పాల్గొంటూ, మరో దాన్లో చూపిన వస్తువును కొనుగోలు చేయవచ్చు. హై డెఫినేషన్ టీవీలో అయితే సినిమా హాలులో వలే బొమ్మ నాణ్యత ఉంటుంది. అంతే కాదు ఏది కావాలంటే అది రికార్డు చేసుకోవచ్చు. వాణిజ్య ప్రకటనలు వదిలి రికార్డు చేసుకోవచ్చు. ఇవి వాడటం చాలా సులువుగా ప్రకటనల సుత్తి లేకుండా టీవీ అంటే చాలా ఆనందం కల్గిస్తుంది. మరో రకంగా ప్రకటనదారులు నియంత్రించే టీవీ ఛానళ్లు అనే భావనకు పెనుసవాలు కావచ్చు.

ఈ డిజిటల్ వైర్‌లెస్ యుగంలో టెలివిజను ఎప్పుడయినా, ఎక్కడయినా వినియోగించుకోవచ్చు. దీనితో సమస్యలూ ఉన్నాయి. మనకు కావాల్సింది మనం ఎపుడయినా చూడగలిగినపుడు అదే సమయంలో అదే ఛానల్ చూడాల్సిన పని లేదు కదా! అలా అయితే టీవీ ఛానళ్లకు ఆదరణ తగ్గిపోదా? అమెరికాలో యువతరం వార్తల కోసం ఛానళ్ళు కాకుండా వెబ్‌ను చూస్తున్నారు. ఎందుకంటే ఛానల్‌లో వార్తలు ఎపుడు మొదలయ్యాయో తెలపడం సాధ్యంకాదు. ప్రధానాంశాలు తక్షణమే తెలియవు. ఇటు వార్తా పత్రికలకూ, ఛానళ్లకూ బెడద మొదలయ్యింది. అందుకే ప్రధాన సంఘటనలు జరిగినపుడు టీవీ చూడటంతో పోలిస్తే వెబ్ చూడటం ఎక్కువ లేదా దాదాపు సమానం. దాంతో ప్రకటనదారులు వీక్షకుల రిమోట్లు లేదా మౌస్‌ల వెంట పరుగెడతారు. అందుకే అమెరికాలో టీవీ ప్రకటనలలో ప్రతి సంవత్సరం 4 శాతం పెరుగుదల వుండగా, ఆన్‌లైన్ ప్రకటనలు 21 శాతం

## "మొబిసోడ్'ను తెలుగులో ఏమనాలి ?

**కొ**త్త టెక్నాలజి రావడంతో కొత్త పదాలు, అర్థాలు తయారవుతాయి. లెక్కవేసి ఠక్కున చెప్పే వ్యక్తిని ఒంత వరకు "కంప్యూటర్" అనే వాళ్ళం. ఒక పరికరం రావడంతో ఇపుడు కంప్యూటర్ అంటే నపుంసక లింగం మాత్రమే ! 'మొబిసోడ్' పదం వినగానే మొబైల్, ఎపిసోడ్ అనే పదాలు గుర్తుకొస్తాయి. మొదటి పదంలో మొదటి అక్షరాలు రెండవ పదంలో చివరి అక్షరాలతో కలసి ఈ పదం ఏర్పడిందనిపిస్తుంది. ఇలా పదాలు తయారవడం కొత్తకాదు. మరి దీనికి తెలుగుపదం ఏమిటి? టీవీ చానల్‌లో ప్రసారమయ్యే విభాగాన్ని ఎపిసోడ్‌గా మనం ఆంగ్లంలోనే వాడుకున్నాం. సీరియల్‌కు సీరియల్ అనే అంటున్నాం. అదే పొరుగు రాష్ట్రం కర్నాటకలో చూడండి 'ధారావాహిక' అని సీరియల్‌ను, ఎపిసోడ్‌ను 'సంచిక' అని వాడుతున్నారు. ఎపిసోడ్‌కే తెలుగుపదం లేనపుడు మొబిసోడ్‌కు తెలుగు కావాలనుకోవడం అత్యాశ ? అయినా ఎవరయిన మొబిసోడ్‌కు సమానార్థకం సూచించవచ్చు. ఆహ్వానం !

పెరుగుతున్నాయి.

## పీత కష్టాలు పీతవి - సీత కష్టాలు.....!

వీక్షకులు ప్రకటనల సుత్తి వదిలించుకోవాలనుకుంటే ప్రకటనదారులు వీక్షకులను వదిలించు కోవాలనుకోవడం లేదు. అలాగే ఛానళ్ల యజమానులు ప్రకటన దారులను వదిలించుకోవాలని ఎట్టిపరిస్థితుల్లోనూ అనుకోరుగాక అనుకోరు. అదే డబ్బు మాయ! రిమోట్ వచ్చాక, కదలకుండా ఛానల్ మార్చే అవకాశం రావడంతో ప్రకటనలకు ఆదరణ తగ్గుతుందని భావించారు. అయితే ఫలితం మరోలా ఉంది. రిమోట్ సాయంతో ఆకర్షించని ఛానల్ కార్యక్రమం నుంచి మరింతమంది వీక్షకులు ఛానల్‌కు వస్తారని ఆశ పడ్డారు. తద్వారా ఆ ప్రకటనలు మరింతగా పెరిగాయి.

అలాగే వీక్షకులు వదిలించుకోలేని రీతిలో కార్యక్రమాల్లో ప్రకటనలు నింపాలని ప్రకటనకర్తల, ఛానళ్ల ప్రయత్నం. దీంతో కార్యక్రమాలను ప్రకటనలు ప్రభావితం చేస్తున్నాయి. ఇక పదిహేను నిమిషాల కార్యక్రమాలు పెరగవచ్చు. ఎందుకంటే ఒక నిమిషం కార్యక్రమం మొబైల్‌లో చూసి అరగంట టీవీలో చూడగలమా? అంతకుమించి కార్యక్రమాలూ వీక్షకులను ప్రభావితం చేయవచ్చు. తమ అభిప్రాయాల కనుగుణంగా కథ ముగియడమో, సాగడమో జరుగవచ్చు. అమెరికా ఛానల్ సిబియస్ ఒక జనరంజక ధారావాహికకు ముగింపులు మూడు రకాలుగా సిద్ధం చేసింది. చూశారా ? వీక్షకులా... మజాకా?

## టీవీ సెల్‌కీ పెళ్ళి

టీవీ కంప్యూటర్ రెండూ మేళవిస్తే కొత్త లోకానికి దారితీస్తాయని ఇంత వరకూ అంచనా ! అంటే కంప్యూటర్ సౌకర్యాలు, టీవీ సౌలభ్యాలు ఒకేచోట దొరికేలా ప్రయత్నం. ఇంతలో తగుదునమ్మా అంటూ సెల్ మధ్యలో ప్రవేశించింది. సెల్‌ను పరిశీలిస్తే చాలా తమాషాగా వుంటుంది. కంప్యూటర్ వాడకాన్ని బాగా కుదిస్తే ఇలాగే వుంటుంది. అది పనిచేసేదేమో రేడియో ట్రాన్‌మీటర్ టెక్నాలజీ ప్రకారం కదా! ఇపుడు దీన్ని ఇంటర్‌నెట్‌కు అనుసంధించి, టీవీ ఛానల్‌ను పంపడం సాధ్యమవుతుంది. ఇది టీవీకీ సెల్‌కీ పెళ్లికాక మరేమిటి ?

ఇల్లు వదిలితే టీవీ జాఢ్యం వదులు తుంది- అనేది పాత మాట అయిపోవచ్చు. అంటుకుని తిరిగే జాఢ్యం టీవీ... కాదు సెల్...కాదు కాదు "సెల్ టీవీ" అనే రోజులు రావచ్చు. ఇంతవరకు "పట్టించుకోకపోవడాలు", "దళసరి కళ్లద్దాలు రావడాలు", "పోపులు మాడిపోవడాలు" మాత్రమే ఉన్నాయి. సెల్‌లో టీవీ వస్తే గేములు కాకుండా ఛానళ్లు చూస్తూ మరేమి ప్రమాదాలు ముంచుకువస్తాయో ఇపుడే చెప్పలేం. అయితే ముప్పు మాత్రం తప్పదు.

## అయితే ఏంటిట ?!

..........అని అనుకోవడం నేటి మనుషులతత్వం. అంటే మాకేమి సమస్య లేదు కదా, ఆదాయం రాదు కదా అనే తత్వం. కొన్ని దేశాలలో ఒక సౌకర్యం ఉంది. ఫోన్ తీసి మూడు నిమిషాలు ప్రకటనలు వింటే ముప్పయి సెకన్లు ఉచితంగా ఫోను చేసుకోవచ్చుట! అంటే అర నిమిషం ఫోన్ బిల్లుకోసం మూడు నిమిషాల ప్రకటనలు వింటారన్నమాట. తర్వాత ఆ ప్రకటనలు మన మదిలో ఊరికే వుండవు. ఉండనివ్వవు. ఆ ఉత్పత్తుల మీద మనసును ఊరిస్తాయి. అందుకే ముప్పయి సెకన్ల రాయితీ ! ఇంకేం. ఎలుక బోనులో పడింది. వినియోగదారుడు మాయాజాలంలో ఇరుక్కున్నాడు !

టెక్నాలజీని వాణిజ్యవేత్తలు అభివృద్ధిపరచి వినియోగించడం మొదలుపెడితే ఇంతకుమించి ప్రయోజనాలు వుండవనే విమర్శ ఉంది. ఇది ఒక మన దేశం లోనేకాదు, దాదాపు ప్రపంచమంతా ఇంతే. అందువల్ల టెక్నాలజీ సౌకర్యాలు పొందటాన్నే -ఆరోగ్యం, అవగాహన, అనుబంధాలు, అర్థవంతమైన జీవనశైలి పోగొట్టుకోకుండా ఉండటానికి ప్రయత్నించాలి. లేకపోతే "మాడే పోపు"కు మరిన్ని తోడవుతాయి. ✧

## 'ఫోన్ కొట్టు గిఫ్ట్ పట్టు'

**ఇ**లాంటి కార్యక్రమాలు ఎవరికోసం? అలా పట్టు చీరలు, వస్తువుల ధరలు ఫోన్‌లో చెప్పే కార్యక్రమాలు ఎవరి కోసం ? ఇంకా శుక్రవారం మీ యింటికీ, శ్రావణమాసం మరో చోటికి... అంటూ సాగే కార్యక్రమాలు ఎవరికోసం ?

ఎవరి కోసం? ఇంకెవరి కోసం? కేవలం మన మహిళాలోకం కోసం ! వారికి సహాయం ఉంటుందనీ, వారికి చీరలు, నగలు అంటే ఇష్టమని చాలామంది అభిప్రాయం. ఇపుడు స్త్రీల కార్యక్రమలలో కూడా చాలా భాగం 'విండోషాపింగ్'లే అధికం.

ఉచితంగా వచ్చే బహుమతి విషయం తెలియదు. కానీ, యిటు ఫోను బిల్లులు తక్కువ కావు. ఇది మీకు ఖర్చు అటు ఆ చీరలు, నగల వ్యాపారికి ఉచిత ప్రచారం. ఛానల్‌కు ఆదాయం.

దీనికి చైతన్యవంతులయిన మహిళలు దేన్ని ఎంతవరకు ఉంచాలో అవగతం చేసుకోవాలి. ఎందుకంటే సమస్యను మనం పూర్తిగా నిర్మూలించలేనపుడు మన వరకు మనం నియంత్రించుకోవడం ఒకటే మార్గం కదా!



ఆరోగ్యం

డా॥ నాగినేని భాస్కరరావు

# నోరు సూక్ష్మజీవుల మ్యూజియం

మనిషి జీవితంలో ఆరోగ్యం చాలా ప్రధానమైనది. ఆరోగ్యమే మహాభాగ్యమని మనందరికీ తెలిసిందే. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ అనారోగ్యాన్ని దూరంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ ఆచరించవలసిన వాటిలో అత్యంత ముఖ్యమైనది పరిశుభ్రత. ఆరోగ్యం జీవన విధానమైతే పరిశుభ్రత దానికి ఉపాంగం. గుండెకాయ వంటిది. మనం ఆరోగ్యంగా ఉండాలంటే అనేక విధాలుగా పరిశుభ్రతను పాటించాలి. వాటిలో అత్యంత ముఖ్యమైనది వ్యక్తిగత పరిశుభ్రత.

మనిషి ఆరోగ్య రక్షణకు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరం. వ్యక్తి తనకు తానుగా పరిశుభ్రంగా ఉండాలి. ఒక వ్యక్తి అన్ని విధాలుగా ఆరోగ్యంగా, చురుకుగా ఉండాలంటే ఆ వ్యక్తి పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలి. వేళకు కాలకృత్యాలు తీర్చుకున్నాక ఒక్క సారన్నా శుభ్రంగా స్నానం చేయాలి. వీలుంటే రెండు సార్లు చేస్తే చాలా మంచిది. స్నానం చేయడం వల్ల దేహానికి పరిశుభ్రత, హాయి, విశ్రాంతి లభిస్తుంది. చక్కగా నిద్ర పడుతుంది.

రోజూ రెండు సార్లు దంత ధావనం చేయాలి. ఎందుకంటే నోరు సూక్ష్మజీవుల మ్యూజియం. నోటిని ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటే మన ఆరోగ్యం అంత బాగా ఉంటుంది. ఏదైనా తిన్న తరువాత మంచినీటితో నోరు పుక్కిలించాలి. అతి చల్లని, అతి వేడి పదార్థాలను తినరాదు. చుట్ట, బీడీ, సిగరెట్లు వంటివి కాల్చడం, పొగాకు నమలడం, గుట్కా తినడం వంటివి చేయరాదు. కళ్ళు, ముక్కు, చెవులను కూడా ఎంతో పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వాటిలో ఏదైనా తేడాలుంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. జలుబు చేసినప్పుడు ముక్కును గట్టిగా చీదవద్దు. కంటిలో నలక పడితే అరచేతిలో పరిశుభ్రమైన నీటిని తీసుకొని అందులో కన్ను తెలవాలి. నలక రాకుండా ఇబ్బంది పెడుతుంటే డాక్టర్ వద్దకు వెళ్ళాలి.

శరీరంలో చర్మం పెద్ద అవయవం. దానికి దురద ఉన్నా, దద్దుర్లు వచ్చినా, పుండ్లు పడినా డాక్టర్‌ను సంప్రదించాలి. స్పర్శలేని మచ్చలున్నా లేదా ఏదైనా తేడా ఉంటే డాక్టర్‌ను సంప్రదించాలి. సక్రమమైన ఆహారపు అలవాట్లను అలవరచుకోవాలి. కారం, మసాలా, పులుపు, ఉప్పును తక్కువగా వాడాలి. పాలు, మజ్జిగ, ఆకుకూరలు, కాయగూరలు ఎక్కువగా వాడాలి. మాంసాహారులు బాగా ఉడికించి భుజించాలి. చద్ది ఆహారం, ఈగలు ముసిరిన ఆహారాన్ని తీసుకోవద్దు. భోజన వేళలను సాధ్యమైనంత వరకూ కచ్చితంగా పాటించాలి. మరిగించి చల్లార్చిన నీటిని తాగాలి. ఆహారాన్ని వేడిగా ఉన్నప్పుడే తినాలి. అన్నం తినే ముందు కాళ్ళు, చేతులు, ముఖం, నోరు శుభ్రంగా కడుక్కోవాలి. తరువాత చేతుల్ని శుభ్రంగా కడుక్కొని, నోటిని శుభ్రపరచుకొని కనీసం వంద అడుగులైనా నడవాలి. ప్రతి రోజూ అరగంట నడవటంగానీ, ఆటలాడటంగానీ, ఇతర వ్యాయామంగానీ చేయాలి. బద్ధకం పనికి రాదు. శ్రమ చేయాలి.

వారానికి ఒకసారైనా షాంపూతోగానీ, కుంకుడు రసంతోగానీ తలస్నానం చేయాలి. తల ఆరాక మంచి కొబ్బరి నూనె రాసుకొని తల దువ్వుకోవాలి. మగవారు రోజూగానీ, రోజు విడిచి రోజు కానీ గడ్డం చేసుకోవాలి.

యుక్త వయస్సు వచ్చాక స్త్రీ పురుషులు తమ జననాంగాలను శుభ్రపరచుకోవాలి. ఆ ప్రాంతంలోని వెంట్రుకలను నెలకొకసారైనా శుభ్రపరచుకోవాలి. వివాహేతర సంబంధాలు ఉండరాదు. మరీ బిగుతుగా లేని శుభ్రమైన దుస్తులనే ధరించాలి. బజారు నుంచి ఇంటికి వచ్చాక కాళ్ళు, చేతులు, ముఖం కడుక్కోవాలి. పడుకునే ముందు బట్టలు మార్చుకొని నిద్రించాలి. మురికిబట్టలతో పక్క మీదకు వెళ్ళరాదు.

గోళ్ళను వారానికొకసారి కత్తిరించుకోవాలి. చేతుల్ని, పాదాలను, ముఖాన్ని, ఇతర శరీర అవయవాలను ఎప్పుడూ పరిశీలించుకోవాలి. వయస్సుకు, ఎత్తుకు తగిన బరువుండాలి. మనస్సును కూడా ఉల్లాసంగా ఉంచుకొనేందుకు స్నేహితులు, కుటుంబ సభ్యులు, మంచి పుస్తకాలతో గడపాలి. శరీర పరిశుభ్రతతో పాటు మనస్సు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

పరిశుభ్రత లోపించిన చోట లేక ఇతర కారణాల వల్ల అనారోగ్యం వస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. అయితే పైన చెప్పినట్లు పరిశుభ్రత దొరకాలంటే మన వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో, ఆంధ్రప్రదేశ్ వంటి వెనుకబడిన రాష్ట్రంలో ఎంతో కష్టం. అయినా ప్రయత్నించి, పోరాడి పరిశుభ్ర జీవితాన్ని సాధించుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం. ✧

❖ ఒక వ్యక్తి అన్ని విధాలుగా ఆరోగ్యంగా, చురుకుగా ఉండాలంటే ఆ వ్యక్తి పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలి. వేళకు కాలకృత్యాలు తీసుకున్నాక ఒక్క సారన్నా శుభ్రంగా స్నానం చేయాలి. వీలుంటే రెండు సార్లు చేస్తే చాలా మంచిది. స్నానం చేయడం వల్ల దేహానికి పరిశుభ్రత, హాయి, విశ్రాంతి లభిస్తుంది. చక్కగా నిద్ర పడుతుంది.

❖ శరీరంలో చర్మం పెద్ద అవయవం. దానికి దురద ఉన్నా, దద్దుర్లు వచ్చినా, పుండ్లు పడినా డాక్టర్‌ను సంప్రదించాలి. స్పర్శలేని మచ్చలున్నా లేదా ఏదైనా తేడా ఉంటే డాక్టర్‌ను సంప్రదించాలి.

❖ వయస్సుకు, ఎత్తుకు తగిన బరువుండాలి. మనస్సును కూడా ఉల్లాసంగా ఉంచుకొనేందుకు స్నేహితులు, కుటుంబ సభ్యులు, మంచి పుస్తకాలతో గడపాలి. శరీర పరిశుభ్రతతో పాటు మనస్సు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

కథ

# గొల్లుమన్న అల్లుడు

పి. జ్యోతి

ఏదోపోగొట్టుకున్న వాడిలా... స్పృహలో లేనట్టు తిరుగుతూ... చిత్రమైన పనులు చేస్తున్న కామేష్‌ను ఆఫీసులో అందరూ విస్తుపోయి చూస్తున్నారు. నాలుగు రోజులనుండీ ఇదే వాలకం. కారణమేంటో ఏవ్వరికీ అర్థం కావట్లేదు. అందరికన్నా చురుకుగా పని చేస్తూ... సరదాగా కబుర్లు చెబుతూ అందరినీ నవ్విస్తూ, నవ్వుతూ ఉండేవాడు. అకస్మాత్తుగా ఎందుకిలా మారాడో ఎవ్వరికీ బోధపడలేదు. గుక్క తిప్పుకోకుండా ఆటపట్టించి చక్కని చుక్క కావేరిని ప్రేమించి పెళ్లిచేసుకుని నెలైనా కాలేదు. ఆవిడగారేమన్నా కామేశాన్ని అలాంటిదే అయుంటుంది. అందుకే... కక్కలేక... మింగలేక... సతమతమవుతున్నట్టున్నాడు." అసలు విషయం తెలీని స్టాఫ్ తలోరకంగా చెవులు కొరుక్కుంటున్నారు.

పొగలు కక్కుతున్న టీ తెచ్చి టేబుల్ పై పెట్టాడు అటెండర్ అప్పారావ్. మూడాఫ్‌లో ఉన్న కామేష్ దాన్ని ఒక్క గుక్కలో గబుక్కున గొంతులోపోసుకున్నాడు. అంతే... ఓ గావుకేక పెట్టాడు. ఏం ముంచుకొచ్చిందోనని స్టాఫంతా పరుగుపరుగున వచ్చేశారు.

"అయ్యో! ఏవైందండీ కామేష్ గారు. కొంపదీసి గండు చీమేదైనా కుట్టిందా. మీరీ మధ్య అదోలా ఉంటున్నారని పాపం! దానిక్కూడా తెలిసే తెగబాధేసుంటుంది. పలకరించి వెళ్దామని వచ్చిందేమో" అన్నాడు కొలీగ్ వీరేష్.

"అబ్బా! ఉండండీ! పాపం! గొంతుకాలి అతనేడుస్తుంటే మీ గోలేంటి?" అంటూ అందరినీ అదిరించాడు సీనియర్ సాంబశివరావ్.

"ఇప్పుడు చెప్పవోయ్ కామేష్! అసలు విషయమేంటి?" భుజం మీద చేయివేస్తూ అడిగాడు అనునయంగా.

అతని అనునయపు మాటలు వినగానే వలవలా ఏడ్చినంత పన్జేశాడు కామేశ్. అమాయకంగా అందరివంకా చూస్తూ...

"ఏం చెప్పమంటారు సార్... నా పరిస్థితి. మొన్న వైశాఖంలో పెళ్లి చేసుకున్నానా... మూడునిద్రలూ కాగానే కాపురానికొచ్చామా? నాలుగురోజులన్నా గడవకముందే.....

"అయ్యయ్యో... ఎంతఘోరం జరిగిపోయింది." కొలీగ్సంతా సానుభూతి కనబరిచారు.

"ఇది భరించడం కన్నా... ఆకాశానికంటే చింతచెట్టెక్కి చిటారు కొమ్మలోని చిగురుకోయమన్నా కోసిపారేసేవాణ్ని... ఎంతో ఎత్తైన కొండమీంచి అగాధంలోకి దూకమన్నా... అవలీలగా దూకేసేవాణ్ని. మండుటెండలో కాళ్లకి చెప్పుల్లేకుండా నడవమన్నా హాయిగా నడిచేవాణ్ని. ఎముకలు కొరికే చలిలో సైతం మంచుముక్కపై మూడ్రోజులు కదలకుండా కూచోమన్నా కూచునేవాణ్ని. కుండపోతగా వర్షం పడుతున్నా కుండలకొద్దీ నీళ్లు గొడుగులేకుండా మోసేవాడిని......." ప్రవాహంలా చెప్పుకుపోతూనే ఉన్నాడు కామేష్.

ఇది వింటున్న స్టాఫ్‌లోని పెళ్లికాని వారు కొందరు "వామ్మోయ్! ఆషాఢం ముందు ఛస్తే పెళ్లి చూసుకోవద్దు" అని మనసులోనే ఒట్టేసుకుని మరీ నిశ్చయించేసుకున్నారు.

ఇహ పెళ్లయినవారు "మా పెళ్లిళ్ళయి చాన్నాళ్లయింది. ఈ బాధ మాకులేదని చంకలు కొట్టుకుని మరీ సంబరపడిపోతున్నారు."

ఇప్పుడు కామేష్ బాధ తీరేదెలా? ఆఫీసులో అందరూ పనిమానేసి ఈ విషయమే ఆలోచిస్తూ కూర్చున్నారు. ఎవరికి తోచిన సలహా వారిస్తున్నారు. ఒక్కటీ వర్కవుటయ్యేలా కనిపించడం లేదు.

"ఆ... నాకో ఉపాయం తట్టిందోచ్." అన్నాడు అటెండర్ అప్పారావ్.

"ఏమిటో త్వరగా చెప్పు" అందరూ ఒక్కసారిగా అరిచారు.

"సిన్మాలో హీరో ఏంచేస్తాడు. హీరోయిన్ తల్లిదండ్రుల కళ్లుగప్పి, లోపలికి దూకి ఆమెను కలుస్తాడు కదా. అలాగే మన కామేష్ గార్నీ కావేరిగారి గదిలోకి దూకమనమే."

మేటర్ మనది కాదు కదా అని మనసులో అనుకుంటూ పైకి మాత్రం "బాగానే చెప్పాడు" అన్నారంతా.

ఇది విన్న కామేష్ "ఆ పాకటాలు, దేకటాలూ నా వల్లకాదు" అన్నాడు.

"పాపం!" అందరూ జాలిగా చూశారు అతని వేపు.

"ఇందంతా కాదు గానీ. నీకో మాంచి సలహా చెబుతాను. నీ చెవిటుపారేయ్" అంటూ చెవిలో ఏదో ఊదాడు సీనియర్ సాంబశివరావ్.

అంతే...ఒక్కసారిగా ఎవరెస్టు శిఖరం ఎక్కినంత ఆనందం అతని ముఖంలో వెల్లివిరిసింది. అందరూ అతనివేపు తెల్లముఖమేసుకుని చూడసాగారు. విషయం ఒకరినుండొకరికి తెలిసింది. అందరి ముఖాలూ దీపావళి మతాబుల్లా వెలిగిపోయాయి.

అందరూ కలిసి ఆ పూట ఆఫీసరుగారిపర్మిషనడిగి మరీ సాంబశివరావును తోడిచ్చి పంపించారు. ఎవరైనా పర్మిషనడిగితే ఎప్పుడూ సవాలక్ష ప్రశ్నలేసే వాడు ఆఫీసర్. కామేష్ బాధను సానుభూతితో అర్థం చేసుకున్నాడేమో వెంటనే పర్మిషనిచ్చేశాడు.

సాంబశివరావు కావేరి వాళ్లింటికి ఫోన్ చేశాడు.

"హల్లో.. నేను కామేష్ ఫ్రెండ్ సాంబశివరావును మాట్లాడుతున్నా. మీ అల్లుడికి యాక్సిడెంటయింది. స్కూటర్ మీదొస్తుంటే ఓ కుక్కపిల్ల...

"బాబూ! చెప్పిన కట్టు కథతో చాలు. అసలే పెద్దవాళ్లం. మాకు బిపీలు, షుగర్‌లూ. ఇక్కడ మా అమ్మాయి పరిస్థితీ అంతే... ఎందుకొచ్చిన ఆషాఢం బాధ. ఇప్పుడే అమ్మాయిని బస్సెక్కించేస్తా. పానకంలో పుడకలా నేను వెంటరావడమెందుకు. అల్లుడుగారిని రిసీవ్ చేసుకోమని చెప్పండి. సరేనా ఉంటా..." అంటూ ఫోనులోనే తేల్చేసి చెప్పేశాడు కావేరి తండ్రి.

*

పప్పెట్ ఇంటర్వ్యూ

# దిమాక్ ఖరాబైందా....?

శాంతి శ్రీ

ఆకాశగంగ విలేకరిపై విరుచుకుపడ్డాడు కేసీఆర్ సార్ ఏందే చానా మూడీగా ఉన్నట్టున్నడు. ఎందుకైనా మంచిది పోయి ఆయన్ను ముందు సంతోషపెడితే గానీ ఇంటర్వ్యూ ఇవ్వడు. ఆయనివ్వకుంటే నా ఉద్యోగం ఉండదు. అందుకే ఎలాగైనా ఇంటర్వ్యూ ఇచ్చేట్టు చూడవే అంటూ సంధ్యారాణి ఇందుమతిని బతిమాలుకుంటోంది. సంధ్యారాణి **'ఆకాశగంగ'** పత్రిక విలేకరి. ఈ మధ్యనే చేరింది. ఆమె స్నేహితురాలు ఇందుమతి **'దమాకా'** టెలివిజన్ రిపోర్టర్ కూడా. చాలా సీనియర్. ఈ సారి కవర్‌స్టోరీ తెరాసపై చేయాల. పోయి కేసీఆర్ దగ్గర ఇంటర్వ్యూ తీసుకురమ్మని ఆకాశగంగ ఎడిటర్ రామారావు సంధ్యకు అసైన్ చేశారు. వరంగల్ సభ ఫ్లాప్‌గదా సార్ దానికంత పబ్లిసిటీ ఇవ్వాలా అంటూ ప్రశ్న వేసింది సంధ్య. ఫ్లాపుల్ని సక్సెస్‌లు చేయడమే గదమ్మా మనపని. ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు చూపించడమే ఆధునిక జర్నలిజమంటే. అమెరికా వాళ్లను చూసి నేర్చుకోవాల. నువ్వు ఇంకా చాన చిన్నపిల్లవి. ఈరోజుల్లో లేనిపోనివి రాసి సెన్సేషన్ సృష్టించకపోతే ఇక మన పత్రిక చదివేటోడే ఉండడు. ఈ పత్రిక చూడు ఎలా రాస్తుందో? మనం వెనుకబడిపోకూడదు. తెలిసిందా. పోయిరా...పో అంటూ సంధ్యను అక్కడ నుండి పంపించేశాడు ఎడిటర్. ఇక గత్యంతరం లేదనుకున్న సంధ్య ఎలాగైనా కేసీఆర్ ఇంటర్వ్యూ సంపాదించాలనుకొని స్నేహితురాలు ఇందుమతి సహాయం కోరింది. అదేరోజు 'దమాకా' టెలివిజన్ వారూ ఇందుమతికీ అదే అసైన్ చేశారు. **'కంగారు'** టీవీ కన్నా మనమే ముందు ఆ ఇంటర్వ్యూ టెలికాస్ట్ చేయాల. పొరపాటు జరిగిందో ఉద్యోగం ఊడుతుంది జాగర్త. యండీగారు సీరియస్‌గా ఉన్నారు. సీనియరని కూడా ఆయన జాలితలచరు అంటూ న్యూస్‌మేనేజర్ ఇందుమతికి షాక్ ఇచ్చాడు. అలా ఇద్దరి పనీ ఒక్కటే కావడంతో తోడుగా బయలుదేరారు. సరే పోదాం పద అంటూ ఇద్దరూ తెలంగాణా రాష్ట్రసమితి అధినేత చంద్రశేఖరరావు వద్దకు చేరారు.

**ఇందుమతి**: గుడ్‌మార్నింగ్ సర్. వరంగల్ సభ బాగా హిట్టయినట్టుందిగదా సార్. మీరు చాల సంతోషంగా కనిపిస్తున్నారు.(లోపల్లోపల ఏడుపు ముఖం అనుకుంటూ)

**కేసీఆర్:** అవునమ్మా! అదేమన్నా చిన్న విషయమనుకుంటున్నావా? నా చావుబతుకుల సమస్య. అందుకే సెంటర్ నుండి సాక్ష్యం కోసం శరద్‌పవార్‌ను కూడా తీసుకొచ్చా. ఆయన వచ్చాడు చూశాడు. మేడమ్‌కు చెబుతాడు. తెలంగాణా తెస్తాడు. తెలిసిందా ఇప్పటికైనా నా వ్యూహం ఎంత తెలివైందో?

**సంధ్య:** సర్. వైయస్‌ను చీల్చి చెండాడుతారనుకున్నాం. అలా మెత్తపడిపోయారేంటి?

**కేసీఆర్**: వైయస్సా ఆయనెవరు? ఓ పిల్లకాకి. దానిపై బ్రహ్మాస్త్రమా? రాజకీయమమ్మా ఇది. ఏమన్నా పిల్లాటనుకున్నావా తల్లీ. నీకింకా రాజకీయాల్లో ఓనమాలు కూడా తెలిసినట్లు లేదు.

**ఇందుమతి**: అవును సార్ ఇప్పుడే కొత్తగా విలేకరిగా చేరింది. ఏదో మీబోటోళ్లతో ఒక ఇంటర్వ్యూ అన్నా చేస్తే వాళ్ల బాస్ మెచ్చుకొని ప్రమోషన్ ఇస్తాడేమోనని వచ్చింది.

**కేసీఆర్**: అచ్చా అలాగా. నీ ప్రమోషన్ కోసం నేను ఏది పడితే అది మాట్లాడి నీకు సెన్సేషన్ న్యూస్ ఇవ్వాలా? దిమాక్ ఖరాబయ్యిందా?

**సంధ్య:**(ఒక్కసారిగా తల తిరిగినట్లయింది. ఇప్పుడు నేనేమన్నానని. ఆయనింతగా రెచ్చిపోతున్నాడు అనుకుంటూ) సారీ సర్ మీరేదో పొరపడినట్లున్నారు. నేను నిజంగా మీ కోసం మంచి ఇంటర్వ్యూ చేసి పబ్లిసిటీ ఇవ్వాలనొచ్చాను. నేనూ ఓరుగల్లు బిడ్డనే సార్. నన్ను నమ్మండి.

**కేసీఆర్**: అయితే అసలే నమ్మకూడదు. మన తెలంగాణా బిడ్డల్ని ఆంధ్రోళ్లు కొనేస్తున్నారు. పేపర్లలో ఏదిపడితే అది రాసేసి నన్ను పరేషాన్ చేస్తున్రు. ఇక నేనేమీ చెప్ప. మీరేమీ రాయొద్దు.

**ఇందుమతి**: సార్...సార్...మీరలా కోపగించుకుంటే ఎలా సార్. మేమడిగేది ఒక్కటి చెప్పండి సార్. ఓరుగల్లును పోరుగల్లు చేస్తమన్నరు. ఏమన్నా పథకాలు తయారుచేస్తున్నారా?

**కేసీఆర్**: అవును చేస్తున్నం. గవన్నీ మీకు చెప్పాలా? లేకపోతే చెప్పిచేయాలా? పో...పోవమ్మా. నీ లాంటోళ్లను గింతమందిని చూశాను. నీవెంత పిల్లకాకివి. అయినా తెలంగాణోళ్లంటే మీకెందుకంతలుసు.

**ఇందుమతి**: సర్ నేనూ తెలంగాణా గడ్డమీదనే పుట్టాను సార్.

**కేసీఆర్:** అందరూ తెలంగాణా బిడ్డలమే అని చెప్పుకోవడం ఇప్పుడో ఫ్యాషనైపోయింది. అదే మన గొప్పతనం. విజయశాంతిని చూడు. ఎక్కడ పుట్టిందో...ఎక్కడ పెరిగిందో...ఎవరికీ తెలియదు. తెలంగాణా బిడ్డనుకుంటూ ఇన్నేళ్లకు వచ్చింది. అదీ తెలంగాణా గడ్డంటే...

**సంధ్య:** స్వాతంత్ర్యం రాకముందే అది వస్తే ఎలాంటి దేశాన్ని నిర్మిస్తామో గాంధీ, నెహ్రూ ప్రణాళికలు తయారుచేశారు. వీర తెలంగాణా పోరాటకాలంలో నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన కమ్యూనిస్టులు విశాలాంధ్ర వస్తే ప్రజారాజ్యం ఎలా నిర్మించబడుతుందో సోదాహరణంగా వివరిస్తూ పుస్తకాలు రాశారు. మరి మీరు ప్రత్యేక తెలంగాణా వస్తే ఎలాంటి తెలంగాణాను నిర్మిస్తారో ఒకసారి వివరిస్తారా?

**కేసీఆర్**:నా తెలంగాణా భౌగోళిక తెలంగాణా. అది మీ లాంటి పిల్లకాకులకు అర్థమయ్యేది కాదులే.

**సంధ్య:** వీర తెలంగాణా విన్నాం. ప్రజాస్వామిక తెలంగాణా విన్నాం. భౌగోళిక తెలంగాణా ఏమిటి సార్? పోనీ ఆ...భౌగోళిక తెలంగాణాలో జనానికి ఏం చేస్తారో చెప్పండి?

**కేసీఆర్:** ఇప్పుడిక్కడ ఆంధ్రోళ్లకు బానిసగిరీ చేయాల. అదే మన తెలంగాణా వస్తే మనమే మారాజులం(మనం ఏమిటో? నేనే అంటే పోలా?)

**సంధ్య:** అయితే అదెప్పుడొస్తుందో చెప్తారా సార్?

**కేసీఆర్:** అది మేడమ్ చేతిలో ఉందమ్మా. ఆమెప్పుడు తలచుకుంటే అప్పుడే.

**ఇందుమతి**: మేడమ్ ఎప్పుడు తలచుకుంటామన్నారు సార్

**కేసీఆర్**: అందుకేగా నేను ఢిల్లీలోనే మకాం పెట్టి ఆమెను ప్రసన్నం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నాను. మీకో సంగతి తెలుసా? మేడమ్ దగ్గర వైయస్ కన్నా నాకే ఎక్కువ పలుకుబడి ఉంది. వైయస్ ఎంత? బచ్చా. అందుకే తెలంగాణా విషయం ఇక్కడ కాదు ఢిల్లీ బజారులోనే తేల్చుకుందామనుకుంటున్నా.

**సంధ్య:** ఇప్పుడు తెలంగాణా రాష్ట్రం ఏర్పడితే ముఖ్యమంత్రి ఎవరవుతారు సార్?

**కేసీఆర్**: మేం మాత్రం కాం. ఎందుకంటే ఇప్పుడు కాంగ్రేసోళ్లకే మెజారిటీ ఉంది. అందుకేగా ఇప్పుడిప్పుడే తెలంగాణా రాకూడదని ఆ భగవంతుణ్ని కోరుకుంటున్నా. వచ్చే ఎలక్షన్ల దాకా గిట్లనే నడిపిస్తా. చూడండి కావాలంటే నా తడాఖా.

**ఇందుమతి**: అదేంది సార్. ఏడాదిలో తెలంగాణా రాష్ట్రం వస్తది. దళితుణ్ని ముఖ్యమంత్రిని చేస్తా నంటూ ప్రకటనలు గుప్పిచ్చారుగా.

**కేసీఆర్**: అదేనమ్మా రాజకీయమంటే. అదిగో ఇదిగో అనకపోతే ఎప్పటికో వస్తదంటే జనం ఓట్లేస్తారా చెప్పు. ఎప్పటికయ్యేది అప్పుడు పబ్బం గడుపుకోవడమే రాజకీయమంటే. ఎరికేనా?

**సంధ్య, ఇందుమతి**: (ఇద్దరూ ఒకేసారి) సార్....(అంటూ) మీ రాజకీయం ముందు జనం గల్లంతే సార్. ఎంత లేదన్నా కేసీఆర్...కేసీఆరేసార్. ఇక వస్తాం సార్ (ఔరా! అనుకుంటూ అక్కడ నుండి తిన్నగా వాళ్ల వాళ్ల ఆఫీసులకు బయలుదేరారు. ఇంటర్వ్యూ ఇవ్వడంలో వెనుకబడిపోతే ప్రమోషన్ సంగతి దేవుడెరుగు ఎక్కడ ఉద్యోగం ఊడిపోతుందోనన్న భయంతో)

(**ముఖ్యగమనిక**: ఆకాశగంగ పత్రిక పేరు ఎక్కడా వినలేదనుకుంటున్నారా? అవును సార్ మీకా అనుమానం వస్తుందని నాకు ముందే తెలుసు. మేం చేసే పనే అదిగదా. ఉన్నది లేనట్లు చూపించడం. ఆ మాత్రం లేనిపత్రికను చూపించలేమా? ఈ ఇంటర్వ్యూ మా పత్రికలో వస్తుందో లేదో తెలియదు కాబట్టి ముందుగానే దానికి మాంచి పబ్లిసిటీ ఇవ్వడానికి అన్ని పత్రికలకూ ఈ స్పెషల్ ఇంటర్వ్యూను విడుదల చేస్తున్నాం. ఇక చూస్కోండి మా తడాఖా. పత్రిక ఎప్పుడొస్తుందా అని ఎదురుచూసీ...చూసీ... పాఠకులు ఎలా అదిరిపోతారో....ఎలా అంటారా? అది సస్పెన్స్.)

# తెంగ్లీష్

**డా॥ జె.పి. వైద్య**

పది పన్నెండు మంది గుంపుగాఅయ్యారు.

నాలుగైదు జంటలు..కొంత మంది పంజాబీ డ్రెస్‌లో... కొంత మంది చీరలో...ఒకళ్లిద్దరు జీన్స్ ప్యాంట్ వేసుకొని ఉన్నారు..

మిగిలిన వాళ్లు చిచ్చరపిడుగుల్లాంటి చిన్న పిల్లలు...ఒకళ్లిద్దరు తప్పించి అందరూ తల్లుల చేతులను వదిలించుకొని దూరంగా పారిపోయి 'సీతాకోకచిలుకల్లా' ఎగరాలి అని ఉవ్విళ్లూరుతున్న వాళ్లే...!

బాబాయి దగ్గర టోపీలు పెట్టుకొని మెడలో స్కార్ప్ చుట్టుకొని నవ్వుతూ గుమిగూడారు. ఇద్దరు ముగ్గురు..ఇంకో ఐదారు మంది 'గద్ద' ల్లాంటి చూపులతో పరిసరాలను జాగ్రత్తగా గమనిస్తున్నారు.

**స్థలం:** గోల్కొండ కోట బయట...

సమయం: ఉదయం పదిన్నర గంటలు విపరీతంగా ఉక్కపోస్తున్నందు వల్ల 'హుష్ష్..' 'హుష్ష్' అంటూ ఆడవాళ్లు సుతారంగా సిల్కు రుమాళ్లతో విసురుకుంటున్నారు..

ఏకంగా 'రప్..' 'సప్పే'...మని తుడుచుకుంటే 'మేకప్' పోతుందీ అన్న బాధ...

'హుం! నీయవ్వ ...! ఏమున్నది ఈ కోటలల్ల ? అన్ని రాళ్లూ ...గుట్టలూ, కొండలూ...! అయినా...ఇంతెత్తు గుట్ట మీద కోట కట్టుకోమ్మని ఎవరిచ్చారు ఐడియా? హాయిగా ఏసీ రూంలో పడుకోక...!"

తెగ చిరాకు పడ్తున్నాడొక 'టీషర్ట్' బాపతు శాల్తీ...

'ష్..! ఊరుకోండీ...! మరీ ఏమిటీ తొందరపాటు? రాజులు కదా ఆ రోజుల్లో సెల్‌ఫోన్లూ..టీవీలూ...! లేవు కదా..!అందుకే దూరం నుండి వచ్చే శత్రుసైన్యం కనబడాలని ఇలా ఎత్తుగా కొండలపైన కట్టేవాళ్లు, రాజులు ఆ రోజుల్లో...! ప్రజల రక్షణ గురించి పాటు పడేవాళ్లు కదా...! అన్నది హిస్టరీలో రెండుసార్లు ఫెయిలయిన కొత్త పెళ్లి కూతురు 'టీషర్ట్' వానితో...

'అయితే' అండర్‌గ్రౌండ్ కోట కట్టేస్తే పోయేదిగా? ఈ దరిద్రం ఎక్కుడు దిగుడూ తప్పేదిగా ..? సరేసరే..! ఎక్కు..కోట చివరి దాకా ఎక్కు...! రాత్రి కాళ్లు నొప్పిపెడుతున్నాయి బాబో అంటే..నేనే చేయనూ? అన్నది టీషర్ట్ కోపంగా...

-'వాంట్ గైడ్!' అంటూ ఓ గళ్ల షర్టు, తలపై స్టైలిష్ క్యాప్, అదీ కాస్త క్రాస్ ఆంగల్‌లో, మెడలో స్కార్ఫ్, చేతిలో సన్నటి పొడుగాటి బెత్తంతో వచ్చాడొకాయన..

బాబాయి అడిగాడు...'ఎంత ఇవ్వమంటావు...'

-'మోస్ట్ హిస్టారికల్, మోస్ట్ బ్యూటిఫుల్, మోస్ట్ వండర్‌ఫుల్, మోస్ట్...'

చిరాగ్గా బాబాయి అడ్డుకున్నాడు...

'ఎంత తీసుకుంటావు?'

'ఐ-ది మోస్ట్ ఎక్స్‌పీరియన్సడ్ 'ది గైడ్' ...! యూసీ...! 'దేవానంద్ ఆఫ్ గైడ్ సెన్మా..' యూసీ గైడ్' ..? ఐ..ది బెస్ట్ గైడ్..!

'ఎంత'? మళ్లీ జాగ్రత్తగా వచ్చిన ప్రశ్న..

'కంప్లీట్ ఖిల్లా..హోల్ ఖిల్లా టోటల్ టూ హండ్రెడ్...! ఫుల్ హిస్టరీ టెల్లింగ్..! విత్ సీక్రెట్స్..!...ఓ.కే..బోణీ స్టార్టింగ్..గివ్ మి వన్ ఫిఫ్టీ..ఓకే!'

చటుక్కున 'టీషర్ట్' ఒక రూపాయి నాణెం..ఒక అర్ధ రూపాయి నాణెం వాడి చేతిలో పెట్టాడు...

'గైడ్' తేలు కుట్టినట్టు చేయిలాక్కోని...'వాట్ సార్! మార్నింగ్ జోకింగా! వన్ ఫిఫ్టీకి 'ఫిఫ్టీ' నై ఆతా..! మై నాలెజ్...యూ ఇన్సల్టింగ్..! బాద్‌షా ఇప్పుడు ఉంటే..నాదీ విని..శభ్బాశ్...! యేలో కోహినూర్ బోల్తా థా...! ఓకే ఓకే ...! షార్ట్ హిస్టరీ ...ఫాస్ట్ ఖిల్లా ఘూమింగ్...హండ్రెడ్ పేయింగ్ ఒకే! బట్ ..! ఫస్ట్ పేమెంట్ ..! దెన్ కామెంట్రీ..! వంద నోటందుకొని గబగబా బయటికి వెళ్లసాగాడు...

## 'సౌ' రూపీస్‌కే గోల్కొండ..!

బాబాయి కంగారు పడి 'వంద గోవిందా..!' అనుకుంటూ వాడి వెనక పడ్డాడు

వాడు సర్రున వెనక్కి తిరిగి...'వాట్ సార్ ! ఐ యామ్ నాట్ చోర్! సెండింగ్ మై అసిస్టెంట్..! ఫర్ 'బోడి' హండ్రెడ్ అసిస్టెంట్ ఓన్లీ గైడ్ జాబ్...! చిన్న గళ్ల చొక్కా, టోపీ-స్టైలుగా కళ్లద్దాలు పెట్టుకొని...

''గుడ్ మార్నింగ్ సర్..గుడ్ మార్నింగ్ మేడమ్...గుడ్ మార్నింగ్ చిల్డ్రన్...'' అని మొదలెట్టాడు...

పిల్ల సంత గోలగోలగా 'రాందాస్' 'జైలేదీ?'..రాజుల కత్తులేవీ? చప్పట్లు కొడితే పైకి విన్పిస్తుంది గదా..? పైన రాజు ఇల్లేదీ? అంటూ చుట్టుముట్టారు పిల్ల 'గైడ్'ను...

పిల్లగైడ్ హైరాన పడిపోయి టోపీ, అద్దాలు తీసి-టావెలంత పెద్ద కర్చీఫ్‌తో మొహం తుడుచుకున్నాడు...అందరి వైపు నిశితంగా చూసి-

....కమ్! కమాన్..ఆల్ యూ ఫెలోస్ ...! రౌండ్‌రౌండ్ స్టాండ్ ..! అరే ! మీద పడకూ?దూర్ ..దూర్..అరే..! లొల్లి బంద్..! గోల్కొండ ఖిల్లా మోస్ట్ బ్యూటిఫుల్ ఖిల్లా..! వెరీ స్పెషల్ ఖిల్లా..! వెరీ వెరీ రిచ్ ఖిల్లా..! కోహినూర్ హీరా ఖిల్లా..! కుతుబ్ షాహీ ఖిల్లా..! హిస్టారికల్ ఖిల్లా..! 1687 కా ఖిల్లా..! బాద్‌షా కా ప్యారా ఖిల్లా..! మంది కమింగ్... అరే ! నో గడబడ్...! సైలెన్స్..! ఆల్ సీ మీ..! మై హ్యాండ్స్..గుడ్! నో? నౌ..! యూ!..వాటీజ్ యువర్ నేమ్?'

లావాటి ఎర్రటి అబ్బాయి ఉత్సాహంగా ముందుకొచ్చాడు...

'రా..రాహుల్..!'

'ఓహ్! అండ్ 'మార్..!' తాలీ మార్ యార్ ..! క్లాప్ ..క్లాప్..క్లాప్..దేక్..దేక్..! అరే..అటూ ! ఊప్పర్ చూశినవా? దేక్ రాజా సిట్టింగ్..

'ఒకే! నౌ నెక్ట్స్ ! వాటీజ్ యువర్ నేమ్..

'ప్రియా..!'

'ఓకే..ఓకే..! ప్రియా ..యూ క్లాప్...సీ! దేర్ రాజా హియరింగ్..'

'టీషర్ట్' – మెల్లగా 'కొత్త పెళ్లి కూతురి'ని చెత్తో గుంపు అవతలికి మాయమై పోయాడు..'గైడ్' నవ్వుతూ 'మసాలా సుపారీ' నములుతూ, అందరితో 'చప్పట్లు భజన' చేయించసాగాడు..! వంద రూపాయలకు ఈ రోజుల్లో ఎవరు భజన చేస్తారనీ?

ఓ ఊరి కథ

ఎల్. రవికుమార్

# తెల్లదొరలకు కునుకు లేకుండా చేసిన ఉయ్యాలవాడ

రాయలసీమ ప్రాంతంనుంచి మొదటిసారిగా ఆంగ్లేయులపై తిరుగుబాటు బావుటా ఎగరేసి వారికి కంటిమీద కునుకు లేకుండా చేసిన వ్యక్తి నరసింహారెడ్డి. ఆయన కర్నూలు జిల్లా ఉయ్యాలవాడకు చెందిన వాడు. "సైరైరా నరసింహారెడ్డి" అన్న జానపదగేయాన్ని వినని వారుండరు. ఆయన అల్లూరి సీతారామరాజుకంటే ముందుగానే కంపెనీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. ఈ క్రమంలో ఆంగ్లేయులను గడగడలాడించి వీరమరణం పొందారు. 16వ శతాబ్దంలో జరిగిన తళ్లికోట యుద్ధంలో విజయనగర సామ్రాజ్యం పతనమయింది. అనంతరం





నొస్సం, ముళ్లపాడు ప్రాంతాలు హైదరాబాద్ నవాబు ఆధీనంలో కొచ్చాయి. 18వ శతాబ్దంలో హైదరాబాద్ నవాబు రాయలసీమ జిల్లాలైన కర్నూలు, కడప, అనంతపురం, బళ్లారిలను దత్తత మండలాలుగా ప్రకటించి బ్రిటీష్‌వారికి ధారాదత్తం చేశారు. దీంతో కర్నూలు జిల్లాలోని బనగానపల్లెవద్దగల నొస్సం కోటకూడా బ్రిటీష్‌వారి పాలనలోకెళ్లింది. దీనిని కాపాడుకునేందుకు అప్పట్లో బ్రిటీషువారికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయి. ఈ పరిణామాలను నిశితంగా పరిశీలించిన నరసింహారెడ్డి బ్రిటీషు పాలనలో ప్రజల కష్టాలను చూసి చలించాడు. బ్రిటీషువారిపై తిరుగుబాటుకు పూనుకున్నాడు.

అప్పటి కలెక్టర్ కాక్రాన్ ఆయనపై బ్రిటీషు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. సైన్యాధికారి వాట్సన్ 1846 జులై 23న రెండు వేల మంది సైన్యంతో నొస్సం కోటను చుట్టుముట్టాడు. బ్రిటీషువారు కోటను బద్దలు కొట్టేందుకు ఫిరంగులను ప్రయోగించారు. దీంతో కోట కూలిపోయింది. ఆ సమయంలో నరసింహారెడ్డి ఆంగ్లేయ సైన్యంతో తీవ్రంగా ప్రతిఘటించడంతో బ్రిటీషుసైన్యం నిలవలేక పలాయనం సాగించింది. తమ పాలిట సింహ స్వప్నంగా మారిన నరసిం హారెడ్డిని పట్టి ఇచ్చిన వారికి రూ.10వేల బహుమతిని అప్పట్లో బ్రిటీష్ ప్రభుత్వం ప్రకటించింది. అనంతరం కర్నూలు జిల్లాలోని రుద్రవరంలో జరిగిన జాతరకొచ్చిన నరసింహారెడ్డిని బంధించడానికి తహసిల్దార్ విఫలయత్నం చేశాడు. ఆరువేల మంది సైనికులతో కెప్టెన్ వార్డిన్, కెప్టెన్ రస్సెల్ నరసింహారెడ్డిపై దాడి జరిపారు. ఈ దాడిలో నరసింహారెడ్డి తుపాకి దెబ్బకు కెప్టెన్ రస్సెల్ మృతి చెందాడు. కెప్టెన్ వార్డెన్ మిగిలిన సైన్యంతో వెనుదిరిగి వెళ్లిపోయాడు. నరసింహారెడ్డి స్వచ్ఛందంగా లొంగిపోయిందిలా...

నరసింహారెడ్డిని నిర్బంధించేందుకు బ్రిటీషు ప్రభుత్వం మద్రాసునుంచి ప్రత్యేక కమిషనర్‌ను నియమించింది. నరసింహారెడ్డి అచూకీ చెప్పాలని సామాన్య ప్రజలను చిత్ర హింసలు పెట్టారు. దాన్ని చూసి తట్టుకోలేని నరసింహారెడ్డి బ్రిటీషువారికి స్వచ్ఛందంగా లొంగిపోయాడు. బ్రిటీషువారు నరసింహారెడ్డిని బంధించి కోవెలకుంట్ల వీధుల్లో ఊరేగించారు. 1847 ఫిబ్రవరి 22న కోవెలకుంట్లవద్ద గల జుర్రేరు నది ఒడ్డున ఉరితీశారు. తరువాత ప్రజలను భయభ్రాంతులను చేసేందుకు ఆయన తలను కోట గుమ్మానికి వేలాడదీశారు. ఇలా ఉయ్యాలవాడలో పుట్టిన నరసింహారెడ్డి త్యాగం, కీర్తి దేశవ్యాప్తంగా వ్యాపించింది. నరసింహారెడ్డి పేరుమీద ఉన్న "సైరైరా నరసింహారెడ్డి నీపేరే బంగారం కడ్డీ" అన్న జానపద గేయాన్ని నేటికీ రాయలసీమ ప్రాంత ప్రజలు పాడుకుంటారు. ఆ విధంగా ఓ ఊరి పేరు ఒక యోధుడి ఇంటి పేరుగా మారింది. తిరిగి ఆ ఊరి ఖ్యాతి ఆ యోధుడి త్యాగఫలంతో పెరిగింది. అదీ ఈ ఉయ్యాల వాడ ఊరి కథ.



# టీనేజ్ మార్పులకు కంగారొద్దు






**హిప్నో కమలాకర్**
**కౌన్సిలింగ్ సైకాలజిస్ట్**
**పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్**

యుక్త వయసు రాగానే పిల్లల్లో అనేక మార్పులు ఏర్పడతాయనే సంగతి అందరికీ తెలిసిందే. ఈ మార్పులు యవ్వనం ప్రవేశించిందనటానికి చిహ్నాలుగా గ్రహించాలి. కొంతమందికి ఈ మార్పుల పట్ల శాస్త్రీయ సమాచారం తెలియదు. ఈ టీనేజి తనతో ఏం తీసుకువస్తుందో తెలుసుకుందాం.

**శారీరక ఎదుగుదల :** అమ్మాయిల్లోనే యుక్త వయసు ముందుగా మొదలయ్యేది. తొమ్మిది లేక పది సం॥ల వయసు రాగానే అమ్మాయిల్లో శారీరక మార్పులు చోటు చేసుకోవటం మొదలుపెడతాయి. అయితే అందరి విషయంలోనూ ఇలాగే అవుతుందని భావించనక్కరలేదు. కొంతమంది బాలికలలో కాస్త ముందుగానో మరి కొంతమందిలో కాస్త లేటుగానో ఈ మార్పులు చోటుచేసుకుంటాయి. శారీరకంగా మనకు కన్పించే ఈ మార్పులకు ప్రధాన కారణం మెదడులోని హైపోథాలమస్ అనే భాగం. యుక్త వయసు వచ్చే సరికి ఈ భాగంలో కొన్ని రసాయనిక పదార్థాలు ఊరటం మొదలుపెడతాయి. వీటిని హార్మోన్లు అంటారు. ఇవే బాలికల శారీరక ధర్మాలను, ఒక యువతి స్వరూపానికి తగిన విధంగా మలుస్తాయి. శాస్త్రీయ దృక్పథంతో చెప్పాలంటే, సరిగ్గా ఏడు సం॥ల వయసు సమీపించగానే తొలి హార్మోనుల స్రావం ప్రారంభమవుతుంది. హార్మోన్లలో మగహార్మోన్లు, ఆడ హార్మోన్లు అని ప్రధానంగా రెండు రకాలు ఉంటాయి. ఈ హార్మోన్లు మగ, ఆడ పిల్లలిద్దరికీ స్రవిస్తాయి. అయితే ఒక బాలిక ఒంట్లో, ఎక్కువ మొత్తంలో ఆడహార్మోన్లు చాలా తక్కువ మొత్తంలో మగ హార్మోన్లు స్రవిస్తాయి.

> **తగిన సమాచారం అందుబాటులో లేక పోవడం మూలంగా అటు టీనేజి పిల్లలు ఇటు వారి తల్లిదండ్రులు అనేక సందేహాలకు లోనౌతారు. అంతవరకు ఒకే ఆకృతి లో కన్పించే అమ్మాయిలు హఠాత్తుగా ఎన్నో శారీరక మార్పులకు లోనుకావడం వారిని తికమక పెడుతుంది. అనవసరంగా డాక్టర్ల వద్దకు పరుగులెట్టిస్తుంది.**

**కాస్తలావుగా,బొద్దుగా :** పెరుగుదల ప్రారంభమయిన తొలిరోజుల్లో కొంతమంది బాలికలు లావుగా కన్పిస్తారు. దీనిని చూసి తల్లిదండ్రులు తమ కుమార్తె లావెక్కిపోతోందని కంగారుపడతారు. ఎక్సర్‌సైజ్ లేవైనా చేయించాలేమోనని పలువురిని సంప్రదిస్తుంటారు. ఎదిగే పిల్లకాస్త స్లిమ్‌గా, చూపరులను ఆకట్టుకునేవిధంగా ఉండాలని తల్లిదండ్రులు కోరుకోవడంలో తప్పులేదు. కానీ ఆ ప్రయత్నంలో భాగంగా పిల్లలను మరీ కష్టాలపాల్జేయకూడదని అంటున్నారు డైటీషియన్‌లు. ఎందుచేతనంటే, పెరుగుదల ప్రారంభమయ్యే తొలిరోజుల్లో కొవ్వు చేరటం, మెదడులో యవ్వనత్పూర్వదశకు చెందిన శారీరక మార్పులు చోటుచేసుకున్నాయని చెప్పటానికి నిదర్శనమని డైటీషియన్స్ అంటున్నారు. శరీరంలో అదనంగాచేరే ఈ కొవ్వు పదార్థాలను వనరులుగా ఉపయోగించుకునేందుకు సెకండరీ సెక్సువల్ ఆర్గాన్స్ డెవలప్‌మెంటుకు తోడ్పడుతుంది. కాబట్టి అమ్మాయిలు 10, 11సం॥ల వయస్సులో కాస్త బొద్దుగా తయారైతే కంగారు పడాల్సిన అవసరం ఏమీ లేదు. బొద్దుగా కన్పించకపోతేనే కంగారుపడాలి. పౌష్టికాహారలోపం ఏర్పడుతోందని గుర్తించాలి. యవ్వనంలోకి అడుగుపెట్టేముందు శరీరానికి కావల్సిన 'పుద్దు' అందటంలేదని తల్లిదండ్రులు గుర్తించి, పప్పుధాన్యాలు, పాలు, వెన్న, నువ్వులు, వంటి పదార్థాలను పుష్కలంగా వారివారి ఆహార పదార్థాల్లో చేర్చాలి. 'నెయ్యి వేసుకోకు లావెక్కిపోతావ్' అంటూ ఆంక్షలు విధించొద్దు. బాలిక వయస్సు15,16సం॥లు వచ్చేసరికల్లా ఈ అదనపు కొవ్వు పూర్తిగా మాయమవుతుంది. ఆ తరువాత ఒకవేళ మరింత అదనపు కొవ్వు చేరటం కనుక జరిగితే అప్పుడు మీ కుమార్తె లావెక్కుతోందని, డైటింగ్ చేయవల్సిన అవసరం ఉందని గుర్తించాలి.

**మొట్ట మొదట కన్పించే మార్పు:-** యవ్వనం ప్రారంభం కాగానే మొట్టమొదట మనకు కన్పించేది పొడవు. పందిరికి కట్టిన తీగె మాదిరిగా, చాలా తక్కువ కాలవ్యవధిలో అమ్మాయిలు పొడుగరులవుతారు. ఈ పరిణామం చాలా నాటకీయంగా ఏర్పడుతుంది. యవ్వన త్పూర్వ దశకు ముందు ఎదుగుదల స్తంభించినట్లుగా పొట్టిగా ఉంటారు. ఆ తర్వాత హఠాత్తుగా గడకర్రలా ఎదుగుతారు.

**గ్రోత్ హార్మోన్:** ఇలా హఠాత్తుగా పొడుగవడానికి కారణం గ్రోత్ హార్మోన్. దీని శాస్త్రీయనామం "ఆం డ్రోజిన్". నిజానికిది మగ హార్మోను. విచిత్రమే మిటంటే,బాలికలు పొడుగ వడానికి కారణ మయ్యే "మగహార్మోన్" వారిలో పొడుగు ఆగిపోవడానికీ కారణమవుతుంది. 19,20 సం॥లు వచ్చే సమయానికి అమ్మాయిలు మంచి పొడుగరులవుతారు. తరువాత ఎదుగుదల క్రమంగా తగ్గుతుంది. అమ్మాయిలు సహజంగానే ఐదు అడుగుల ఆరంగుళాల నుండి ఆరడుగుల రెండంగుళాల దాకా ఎదుగుతారు.

✻



విజ్ఞాన వీచిక

# సెల్‌ఫోన్లు-సందేహాలు

ఎస్. వెంకట్రావు

భారత దేశంలో ఇప్పుడు సెల్‌ఫోన్‌ల హల్‌చల్ నడుస్తోంది. మన దేశంలో మొత్తం టెలిఫోన్ వినియోగదారులు 7కోట్ల 65 లక్షలు కాగా అందులో సగం వరకు సెల్ వినియోగదారులే వున్నారు. ఫోన్ వినియోగం ఏటా 75 శాతం చొప్పున పెరుగుతోంది. సెల్‌ఫోన్‌లలో వైవిధ్యం, ఆధునిక ఫీచర్లు విపరీతంగా పెరుగుతున్నాయి.

సెల్‌ఫోన్ వినియోగంతోబాటు సమస్యలూ పెరుగుతున్నాయి. వీడియోఫోన్‌లతో సెక్స్ రాకెట్లు నడిపిన వారిగురించి పత్రికల్లో చదివాం. ఇదో సమస్య కాగా సెల్‌ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడవడం వల్ల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు మరో సమస్య. వాటి నివారణ కోసం సెల్‌లో మాట్లాడుతూ వాహనాలు నడిపేవారిపై భారీగా జరీమానాలు విధిస్తున్నారు. ఇతరత్రా శిక్షలు వేస్తున్నారు. ఇవి ఎంతమేరకు ఫలిస్తాయన్న విషయం పక్కనుంచితే మొత్తంమీద ఇది కూడా సెల్‌ఫోన్‌కు సంబంధించిన ఒక సమస్యగానే మిగిలిపోతుంది.

ఇవన్నీ ఒకఎత్తు కాగా అసలు సెల్‌ఫోన్ వినియోగం ఆరోగ్యానికి ఎంతవరకు క్షేమదాయకం అన్నది మరోఎత్తు. ఆరోగ్యసమస్యలపై అనేకానేక సందేహాలు ముందుకొచ్చాయి. సెల్‌ఫోన్‌లు రేడియోతరంగాలతో పనిచేస్తాయి గనుక వీటిని అదేపనిగా చెవిదగ్గర పెట్టుకోవడం వల్ల వచ్చే ప్రమాదాలగురించి అనేక మంది నిపుణులు హెచ్చరికలు జారీ చేశారు. రేడియోతరంగాలు, సెల్‌ఫోన్‌ల వల్ల ఉత్పన్నమయ్యే అయస్కాంత క్షేత్రాలు మెదడుకు హాని చేస్తాయని చెప్పారు. క్యాన్సర్ వస్తుందన్నారు. కొన్ని సెల్‌ఫోన్‌లు చెవిదగ్గర పేలిపోయినట్లు వచ్చిన వార్తలు ప్రజలను మరింత భయభ్రాంతులను చేశాయి. ఇవన్నీ ప్రజల్లో ఏర్పడిన అపోహలేనా లేక నిజంగానే ఇటువంటి ప్రమాదాలున్నాయా అన్నది పరిశోధనల వల్లగాని తేలని అంశం. పశ్చిమదేశాల ప్రభుత్వాలు వీటిపై పరిశోధనలు గావించాయి. బ్రిటిష్ ప్రభుత్వం నియమించిన ఒక పరిశోధనా సంఘం 2000 సంవత్సరంలో ప్రాథమిక నివేదిక ఇస్తూ సెల్‌ఫోన్ వినియోగానికి సంబంధించిన ఆరోగ్య సమస్యలపై భయాలు అక్కరలేదని చెప్పింది. అయితే ఇంకా పరిశోధన పూర్తికాలేదు గనుక, కొన్ని అంశాలపై మరింత పరిశోధన అవసరం గనుక వెంటనే పూర్తి నిర్ధారణలకు రాకూడదనీ చెప్పింది. ముఖ్యంగా చిన్న పిల్లలు సెల్‌ఫోన్లు వినియోగించే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలంది. ప్రస్తుతం మొబైల్ ఫోన్ ప్రభావాలను గురించి పరిశోధించేందుకు బ్రిటిష్ ప్రభుత్వం 74 లక్షల పౌండ్లు ఖర్చు చేస్తోంది.

ఇప్పటివరకు పరిశోధనల్లో కింది విషయాలు తేలాయి:

సెల్‌ఫోన్‌లనుండి వెలువడే రేడియో తరంగాలు శరీర కణాలను వేడి చేస్తాయి, ఫలితంగా కణజాలం దెబ్బతింటుందన్న ఒక వాదన ఉంది. అయితే సెల్‌ఫోన్‌లనుండి వెలువడే రేడియోతరంగాలకు శరీర కణాలను దెబ్బతీసేంత శక్తి లేదని తేలింది. అలాగే సెల్‌ఫోన్‌లు సృష్టించే అయస్కాంత క్షేత్రం శరీరకణాలను ప్రభావితం చేసే అవకాశం లేదని తేలింది. సెల్‌ఫోన్‌లో అదేపనిగా మాట్లాడేవారు కొన్ని సార్లు కళ్లు తిరుగుతున్నాయని, తలనొప్పి వస్తోందని ఫిర్యాదు చేస్తున్నారు. అయితే పరిశోధనాశాలలోని పరిస్థితుల్లో ఇటువంటి ఫిర్యాదులేవీ రావడం లేదు. అంటే అటువంటి ఫిర్యాదులకు కారణాలు వేరే ఉండవచ్చు. మామూలు వారిలోకన్నా సెల్‌ఫోన్‌లు ఉపయోగించేవారిలో క్యాన్సర్ వచ్చే అవకాశాలు రెట్టింపున్నాయని చెబుతున్నారు. పరిశోధనల్లో దీనికి అవుననిగాని, కాదనిగాని సమాధానం రాలేదు. అలాగే

**సెల్‌ఫోన్‌లపై జరిగిన పరిశోధనలు మన సందేహాలను పూర్తిగా తీర్చలేదు కనుక ఈ ఫోన్‌లను వినియోగించడం మానుకోలేం కదా! ఎందుకంటే అనతి కాలంలోనే అయినా మొబైల్ ఫోన్‌లు ఆధునిక మానవుని నిత్యజీవితంలో అంతర్భాగమైపోయాయి, పోతున్నాయి. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.**

సెల్‌ఫోన్‌లనుండి వెలువడే లాంటి విద్యుదయస్కాంత తరంగాలు కొన్ని రకాల క్రిముల కణాల్లోని జన్యువుల్లో మార్పులు తెచ్చాయి. ఈ పరిస్థితి మానవ కణాల్లోనూ ఏర్పడుతుందా ముఖ్యంగా మనిషి మెదడులోని జన్యువులకే ఏమైనా హాని జరుగుతుందా అన్న విషయం ఇదమిద్ధంగా తేలకపోయినా క్రింది తరగతులకు చెందిన క్రిముల కణజాలానికీ, మనిషి మెదడు కణజాలానికీ చాలా తేడా ఉందన్న మాట మాత్రం వాస్తవం. మొబైల్ తరంగాలకు సంబంధించిన ఒక ప్రమాదం విషయంలో మాత్రం మనమంతా జాగ్రత్తగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. అదేమిటంటే మరీ చిన్నపిల్లలు సెల్‌ఫోన్‌లు వినియోగించకుండా ఉంటే మంచిది. చిన్న పిల్లల్లో క్యాన్సర్ వ్యాధి రావడానికి, మొబైల్ ఫోన్‌లకు ముఖ్యంగా మొబైల్ పవర్ లైన్లకూ సంబంధం ఉందని అంతర్జాతీయ క్యాన్సర్ పరిశోధనా సంస్థ వెల్లడించింది. సెల్‌ఫోన్‌లనుండి వచ్చే తరంగాలకన్నా, ఈ పవర్ లైన్ల నుండి అధిక శక్తి తరంగాలు వస్తాయి.

సెల్‌ఫోన్‌లపై జరిగిన పరిశోధనలు మన సందేహాలను పూర్తిగా తీర్చలేదు కనుక ఈ ఫోన్‌లను వినియోగించడం మానుకోలేం కదా! ఎందుకంటే అనతి కాలంలోనే అయినా మొబైల్ ఫోన్‌లు ఆధునిక మానవుని నిత్యజీవితంలో అంతర్భాగమైపోయాయి, పోతున్నాయి. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

**వాటిలో కొన్ని:** అవసరం ఉన్నప్పుడు మాత్రమే సెల్‌ఫోన్‌లు వినియోగించండి. ఫోన్ మానియాక్‌గా తయారవడం ప్రమాదకరం. అదేపనిగా సెల్‌లో గంటల తరబడి మాట్లాడ్డం కట్టిపెట్టి షార్ట్ కాల్స్ చేయండి. ఇంటర్నల్ ఏరియల్ కలిగి ఉన్న సెల్‌ఫోన్‌లను వాడకపోవడం మంచిది. ఏరియల్ తలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. సిగ్నల్స్ బలహీనంగా వస్తున్నప్పుడు ఫోన్ వివినియోగించకూడదని చెబుతున్నారు. ఎందుకంటే బేస్ స్టేషన్ దూరంగా ఉన్నప్పుడు సిగ్నల్స్ బలహీనంగా వస్తాయి. వీటిని రిసీవ్ చేసుకోడానికి సెల్‌కు ఎక్కువ శక్తి కావాలి, దాని వల్ల రేడియోతరంగాలు ఎక్కువగా ఉత్పన్నమవుతాయి.

# కొత్త పుస్తకాలు

## పొగచూరిన ఆకాశం

ప్రపంచ వాణిజ్యం మాటున పొగచూరిన దేశ దేశాల ఆకాశాన్ని అక్షర ఉరుములతో మెరుపులతో, జడివానతో నిర్మలంగా చేయటంలో అద్దేపల్లి కలం విజయదరహాసం చేసింది. పొగచూరిన ఆకాశంలో నలభైనాలుగు అర్ధ్రతావేశాలు-ఆక్రోశాలు, పిడుగులూ-పిడిగుద్దులూ వున్నాయి.

వర్తమానం గుక్కపట్టి... భవిష్యత్ బిక్క చచ్చి లోకం బండరాయిగా మారినపుడు పుట్టిందే ఆంగ్ల కావ్యం 'ది వేస్టు ల్యాండ్'(1922). అద్దేపల్లి ఎంచుకున్న వస్తువూ అంత ఉరవడి కలిగిందే. వర్డ్స్ వర్త్‌లోని సహజత్వం, ఇలియట్, గ్రేలలోని పాండిత్యం కలబోసుకున్న కవి అద్దేపల్లి. వాళ్ళలాగే ఆచితూచి మాటలు వాడారు. మూగదోసిలి, వానపళ్ళు, వయోగ్రుడు, ఇనపగద్ద లాంటి పదజాలం ఆ కోవలోనిదే. **చిరిగిపోయిన ఆకాశాలన్నీ- డాలరు నక్షత్రాల జరీపోగుల్తో కుట్టేశారు"** అనటం ద్వారా ఐరిష్‌కవి జేమ్స్ స్టీవెన్స్ శైలిని అందిపుచ్చుకుని తెలుగు వచన కవితని మరో మెట్టెక్కించారు. అంతలోనే జాన్ డ్రైడన్ మల్లే లోకోక్తులూ, హేళనలూ దట్టించారు. డ్రైడన్ స్థాయిలోని హేళన 'పండగ పూటలు' కవితలో 'పెన్ను'బికింది.

**పొగచూరిన ఆకాశం**
**కవితా సంపుటి :**
**డా॥ అద్దేపల్లి రామమోహన్ రావు ,**
**వెల : 75/- రూ॥, పేజీలు : 100,**
**ప్రతులకు : ప్రజాశక్తి బుక్ హౌజ్, చిక్కడపల్లి, నవోదయ బుక్ హౌజ్, ఆర్యసమాజమందిర్ ఎదురుగా**

"నువ్వు కళ్ళు తెరుచుకుంటే ఏమిటి మూసుకుంటే ఏమిటి/ కనుపాపల్ని గద్ద తన్నుకు పోతున్నపుడు/ ఇంకోడి మార్కెట్టుకి నరుకువై పోతున్నపుడు" అన్న వ్యక్తీకరణ చెంపపెట్టులాంటిది.

**"తరం నించి తరానికి మట్టిగా ప్రవహిస్తున్నవాళ్లం- ఈ మట్టి రంగును ఒలుచుకుపోయి ఈ గింజ పొట్టును కూడా ఎడారి చేసి వ్యాపార ప్రయోగశాలల నాళికల్లోకి మా జీవరసాన్ని ఒంపు కోవడానికి నువ్వు చేసే భయంకర ప్రయత్నానికి పాలకవర్గాల శిరస్సులు మెడలమీదికి జారిపోవచ్చు కానీ- మట్టి బిడ్డల మెడలు శిరస్సుల్ని నిటారుగా నిలబెడతై"** అంటూ హెచ్చరిస్తారు. అద్దేపల్లి నీళ్ళకే కాదు మట్టికీ ఉప్పెనలొస్తాయనటం బావుంది.

**"దేశమంటే తెల్ల మనుషులోయ్... మా సముద్రాల్లో లేచిపడే అలలమీద- కండోమ్‌ల బుడగల్ని ఊదించి వ్యాపారాల ఊపిరితో చెలియలికట్టల్ని ధ్వంసం చేసి విత్తనాల్లో ముడుచుకు కూర్చున్న ప్రాణశక్తిని బానిస చెట్లుగా పెంచుకోండి"** అంటూ 'పిచ్చెక్కి..' కవిత గొప్ప ఊపుతో సాగుతుంది.

**"అమ్మతనం ముందు అమ్మకంతనం ఓడిపోతుంది. దేశం తలెత్తితే ఆకాశం తగలాలి"** అంటూ కర్తవ్యం బోధిస్తారు.

**"స్త్రీల అవయవాలన్నీ యింతింతగా కొరుక్కుతినే మగ మార్కెట్ డైనోసార్లు"** అనటం ద్వారా ప్రపంచీకరణ మహిళల నెత్తి మీద కుంపటిని తేల్చారు అద్దేపల్లి.

అద్దేపల్లి కవితల్లో ప్రపంచీకరణ ఆగ్రహావేశాలు విస్ఫోటిెత్తాయి. ఆకాశం మీద నడుస్తూ నేల మీద ఎగురుతోన్న అమెరికా ఒంటెద్దు పోకడల్ని ఖండించటంలో యువకవులు ముందుకు రావటానికి కవితాసంపుటి చోదక శక్తిగా పని చేస్తుంది. కవికి సిరాభివందనలు

**-సశ్రీ**

---



**మట్టిగంప**
**పరిమళ్**
**ప్రచురణ : దళిత సాహిత్య పీఠం, విశాఖపట్నం**
**వెల : 30/- రూ॥, పేజీలు : 75**
**ప్రతులకు : ప్రజాశక్తి బుక్ హౌజ్, విశాలాంధ్ర, తెలుగు బుక్ హౌజ్, దిశ పుస్తక కేంద్రం, నవోదయ బుక్‌మార్క్**

## మట్టిగంప నిండా కవిత్వం

సగటు మానవుల, సమాజాల సమస్యలను, పరిష్కార మార్గాలను చూపే కవితలపుస్తకం పరిమళ్ రాసిన "మట్టిగంప". వర్గ, వర్ణ మాయోపాయాలను బట్టబయలు చేస్తుంది. కష్టజీవికి ఇరువైపులా కాపుకాసేవాడు కవి అని శ్రీశ్రీ చెప్పిన మాటలను ఈ రచన రుజువు చేస్తుంది. రాజకీయ, ఆర్థిక పరిస్థితులు నెలకొన్న ఈ నేపథ్యంలో మానవళి సమస్యలను చూపిస్తూ సమాధానాలు ఇచ్చారు.

శ్రమదోపిడి రూపాలు, ప్రపంచీకరణలో మానవీయ విలువలు ధ్వంసం అవుతున్న తీరును బహుముఖాలుగా వ్యక్తీకరించారు. కడగళ్ల బతుకుల ప్రతిబింబాలను దర్శనం చేయిస్తారు. కోట్లాది మంది జనుల బాధలను తనవిగా చెప్పారు. ఉత్పత్తి సంబంధాలు, ప్రజాస్వామిక హక్కులు, బాధ్యతలను గుర్తించారు. కార్యకారణ సంబంధాల ప్రతిఫలనాలు మనకు కన్పిస్తాయి. కర్ణుడుకి కవచకుండలాలు ఉన్నట్లు పాలమూరు ప్రజలకు పలుగు, పార అమరుతున్నాయనేదానికి, అంటరాని తనాల వెలివేతల, వెతలకు అక్షర రూపం ఇచ్చారు. వ్యవసాయరంగంపై గ్లోబల్ వేటను చక్కని శైలిలో చెప్పారు.

*"మట్టిగంప/ మా బతుకు జెండాలో అశోకచక్రం"* అంటూ *"ఎక్కడ ప్రాజెక్టులు తలెత్తాలన్నా/ పునాదిలో మా అస్తికలుండాలి"* అని పాలమూరు వలస బతుకుల తీరుతెన్నులు, వారి త్యాగాలను దేశసంపదను పెంచుతున్న తీరును హృద్యంగా వివరించారు.

ఇక్కడ తిష్టవేసిన కరువును తలపోస్తూ ఇలా అంటాడు. **"ఇక్కడ వాన/ ఆకాశంలోంచి ఎప్పుడైనా కురిసిందా?/ కన్నుల్లోంచే"** అనేది లక్షలాది మంది పాలమూరు వాసుల ఆవేదన, ఆక్రందనలను గుండెను పిండే బలమైన అభివ్యక్తిని ప్రయోగించారు.

ఇంతటితో ఆగకుండా మనువు మాయను ఇలా బట్టబయలు చేస్తాడు. ***"భూమిని కాళ్ల కింద పెట్టుకున్న వాణ్ణి/ నీ జండెం చేసుకుంటావు/ పీటమీద కూర్చునే/ ఊరవతలి జీవితాలకు పీట ముడి వేస్తావు"*** అంటూ కపట వేషధారుల చెంప చెళ్లుమనిపిస్తాడు.

విభిన్నమైన అంశాలను, వైరుధ్యాలను ఛేదిస్తూ నూతన సమాజ ఆవిష్కరణలో మట్టిగంప తన దైన పాత్ర పోషిస్తుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు.

**- జి. బుచ్చయ్య.**

## స్వీకారం

**తెలుగు సాహిత్యంలో సమకాలీన ధోరణులపై ప్రజాశక్తి బుక్‌హౌస్ ప్రచురించిన ఆంగ్ల పుస్తకమిది.**

ప్రముఖ కథా రచయిత ప్రొ॥ కేతు విశ్వనాథరెడ్డి ఆంగ్లంలో రచించిన ఈ పుస్తకంలో తెలుగు సాహిత్యం లోని అనేక ధోరణుల గురించి, ఆధునిక, ఆధునికానంతర కాలం (1970ల వరకు)గురించి, తెలుగు సాహిత్యంపై మార్క్సిజం ప్రభావం, సమకాలీన ప్రభావాల గురించి సవివరంగా రాశారు.

**పేజీలు : 133, వెల :150/-**
**కాపీలకు : ప్రజాశక్తి బుక్‌హౌజ్ అన్ని బ్రాంచీలలో**

# చైనా చాట్

## కావలసిన వస్తువులు

| | | |
|---|---|---|
| బఠాణీలు | : | పావు కిలో |
| బంగాళాదుంపలు | : | రెండు |
| ఉల్లిపాయలు | : | రెండు |
| క్యారెట్ | : | ఒకటి |
| కొత్తిమీర | : | ఒక కట్ట |
| ఉప్పు | : | తగినంత |
| మసాలాపొడి | : | ఒక స్పూన్ |
| టమాటా | : | ఒకటి |
| నూనె | : | రెండు టేబుల్ స్పూన్లు |

**త**యారుచేసే విధానం: ముందుగా బంగాళాదుంప, టమాటా, బఠాణీలను బాగా ఉడికించాలి. బంగాళాదుంపను పూర్తిగా పేస్టులా అయ్యే వరకూ ఉడికించాలి. ఒక పాత్రలో నూనె వేసి వీటిని వేయించి కొంచెం మసాలా పొడి చల్లాలి. ఉప్పు తగినంత వేసుకోవాలి. అందులో కొంచెం నీళ్ళుపోసి దగ్గరగా అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఒక ప్లేట్‌లోకి తీసుకొని క్యారెట్, ఉల్లిపాయ ముక్కలను, సన్నగా తరిగిన కొత్తిమీరను అలంకరించి వేడివేడిగా సర్వ్ చేయాలి. ఇందులో అన్ని రకాల పోషకాలు లభిస్తాయి.

పి. జగతి, గాజువాక, వైజాగ్.




## కావలసిన వస్తువులు

| | | |
|---|---|---|
| చిక్కనిపాలు | : | రెండు కప్పులు |
| మీగడ | : | అర కప్పు |
| పంచదార | : | ఒక కప్పు |
| గోధుమ పిండి | : | ఒక కప్పు |
| నూనె | : | తగినంత |
| జీడిపప్పు | : | పది |
| బాదం | : | పది |
| పిస్తాపప్పు | : | పది |
| ఏలకుల పొడి | : | ఒక టీ స్పూన్ |

**త**యారుచేసే విధానం: గోధుమ పిండిలో ఒక టీ స్పూన్ నూనె లేక వెన్న వేసి తగినన్ని నీళ్ళు వేసి పూరీల పిండిలా కలుపుకోవాలి. ఈ పిండి మీద తడిగుడ్డ వేసి అర గంట నాననివ్వాలి. పాలు బాగా మరగ కాచి అందులో పంచదార, మీగడ, ఏలకుల పొడి కూడా వేసి కలపాలి. కొంచె నెయ్యి వేసి జీడిపప్పులు వేయించుకోవాలి. ఈ జీడిపప్పు, బాదం, పిస్తా పప్పులను చిన్న ముక్కలుగా చేసి ఉంచుకోవాలి. బాండీలో నూనె పోసి కాగిన తరువాత చిన్న చిన్న పూరీలను పల్చగా వత్తి వేయించాలి. వీటిని నూనెలో నుంచి తీసిన వెంటనే కోనులాగా మడిచి పాలలో వేయాలి. ఇలా పూరీలన్నింటినీ వేయాలి. పూరీలను అలాగే ఉంచి కూడా వేయవచ్చు. ఈ పూరీలు పాలన్నింటినీ పీల్చుకున్న తరువాత జీడిపప్పు, బాదం, పిస్తా ముక్కలను చల్లాలి. ఇవి లేకున్నా కూడా ఈ పూరీలు రుచిగా ఉంటాయి. వీటిని ఫ్రిజ్‌లో పెట్టుకొని చల్లగా కూడా తినవచ్చు.

# తీపి పూరీలు

# దురాశ

చూటీ

ఓసారి రామయ్య పట్నం వెళ్లాల్సి వచ్చింది. వాళ్ల గ్రామం నుంచి పట్నం పోవాలన్నా రావాలన్నా అడవి దాటాలి. పని పూర్తయ్యాక తిరుగు ప్రయాణమయ్యాడు. అడవిలో దారి తప్పాడు.

ఈలోగా అతనికి బరువైన పాదాల శబ్దం వినిపించింది. అంతే కంగారుపడిపోయాడు. ఆ అడుగులు తనకు దగ్గరగా వస్తున్నాయని తెలిసి భయపడిపోయాడు. వణుకుతూ ఆగిపోయాడు. మెల్లగా వెనక్కి తిరిగి చూస్తే... పెద్ద తెల్ల ఏనుగు కనిపించింది. దాన్ని చూసి బెదిరిపోయి వెనక్కి పరిగెట్టాడు రామయ్య. ఏనుగు కూడా అతని వెంటే నడిచింది. దాంతో మరింత బెదిరిపోయి ఆగాడు రామయ్య. ఏనుగు కూడా ఆగింది. అంతేకాదు... అది మానవ భాషలో 'ఏంటి మనిషీ! నన్ను చూసి భయపడ్డావా!! నేను నిన్నేం చేయను.నీకు ఏదైనా సాయం కావాలంటే అడుగు' అంది.

దానికి రామయ్య ఎంతో సంతోషించాడు. తన సంగతంతా చెప్పాడు. అది విని ఏనుగు 'అయితే... నా నివాసం ఇక్కడే వుంది. నువ్వు నాలుగురోజులపాటు నా ఆతిథ్యం తీసుకుని వెళ్లు' అంది. దానికి రామయ్య సంతోషంగా ఒప్పకున్నాడు. ఏనుగు రామయ్యకు మాంచి విందు ఇచ్చింది. అడవంతా తిప్పి చూపించింది. చివరికి అతనిని తన వీపుమీద కూర్చోబెట్టుకుని గ్రామం దగ్గర దింపింది. రామయ్య ఏనుగుకు ధన్యవాదాలు తెలుపుకుని సంతోషంగా ఇంటి దారిపట్టాడు.

మార్గ మధ్యలో అతనికి ఒక దుకాణం కనిపించింది. ఆ షాపు యజమాని జంతువుల చర్మాలు, దంతాలు, గోళ్లు...కొంటున్నాడు. వాటితో వాళ్లు అలంకరణ వస్తువులు తయారుచేసి అమ్ముతుంటారు. ఈ విషయం తెలుసుకున్న రామయ్య షాపు యజమానిని కలిసి 'ఏవండీ! ఏనుగు దంతాలు కూడా కొంటారా?' అనడిగాడు.

అతను ఔనన్నాడు. వెంటనే రామయ్యకు ఒక ఆలోచన వచ్చింది. 'తెల్ల ఏనుగు దంతాలు కోసుకొచ్చి అమ్మితే బోలెడు డబ్బు వస్తుందికదా. దాంతో కష్టపడకుండా దర్జాగా బతకొచ్చుకదా' అనుకున్నాడు. వెంటనే అడవిలోకి వెళ్లి ఏనుగు ముందు ఏడుస్తూ నిలబడ్డాడు. అప్పుడు ఏనుగు 'ఏంటి రామయ్యా! అలా వున్నావు? ఏదైనా ఆపద వచ్చిందా?' అనడిగింది.

దానికి రామయ్య పెద్దగా ఏడుస్తూ... 'నాకు డబ్బుకు బాగా ఇబ్బందిగా వుంది. ఏం చేయాలో తెలీడంలేదు' అన్నాడు. అప్పుడు ఏనుగు బాగా ఆలోచించి 'ఓస్! ఇంతేకదా. నా దంతాలు తీసుకెళ్లి అమ్ముకో. నీ డబ్బు సమస్య తీరుతుంది' అంది.

రామయ్య సంతోషంగా ఏనుగు దంతాలు సగానికి కోసుకుని తీసుకెళ్లాడు. అప్పుడు ఏనుగు ఎంతో బాధపడింది. అయినా రామయ్యకు సాయం చెయ్యాలన్న బలమైన కోరికతో అదంతా భరించింది.

రామయ్య ఏనుగు దంతాలను తీసుకెళ్లి దుకాణంలో అమ్మి సొమ్ముచేసుకున్నాడు. ఇంట్లోకి కావలసిన విలువైన వస్తువులు కొనుక్కున్నాడు. డబ్బంతా దుబారాగా ఖర్చుచేసేశాడు. పనికెళ్లడం మానేశాడు. దాంతో కొద్దిరోజుల్లోనే ఉత్తచేతులతో మిగిలాడు. అప్పుడు అతనికి మళ్లీ తెల్ల ఏనుగు గుర్తొచ్చింది. వెంటనే ఏడ్చుకుంటూ.... ఏనుగు దగ్గరకు వెళ్లాడు. అది పాపం ఎంతగానో జాలిపడి 'రామయ్యా! ఎంత కష్టంలో వున్నావో ఏమో. ఇంతగా బాధపడుతున్నావు. నీకు నేను ఏమన్నా సాయం చెయ్యగలనేమో చెప్పు' అంది.

అప్పుడు రామయ్య కళ్లు తుడుచుకుంటూ... 'నీ మిగిలిన దంతాలు కూడా కత్తిరించుకుంటాను. వాటిని అమ్మితే నా కష్టాలు తీరతాయి' అన్నాడు. దానికి ఏనుగు సంతోషంగా అంగీకరించింది.

రామయ్య అత్యాశతో... ఏనుగు దంతాలను మొదలుకంటా కోశాడు. అప్పుడు ఏనుగు పాపం విపరీతంగా బాధపడింది. బోలెడంత రక్తం కూడా వచ్చింది. అయినా రామయ్యకు సాయం చెయ్యాలని అదంతా భరించింది. రామయ్య ఆ దంతాలను తీసుకెళ్లి అమ్ముకుని సొమ్ము చేసుకున్నాడు. వాటిని కూడా దుబారాగా ఖర్చుచేసేశాడు. మళ్లీ ఏడ్చుకుంటూ ఏనుగు దగ్గరకు వెళ్లాడు.

ఏనుగు పాపం ఎంతో జాలిగా 'ఏం రామయ్యా! నీకు నేను ఏమైనా సాయం చెయ్యగలనా' అంది. అప్పుడు దాని చర్మం వలుచుకుంటానన్నాడు. దాంతో ఏనుగుకు కోపం వచ్చింది. చర్మం వలిస్తే తాను బతకనని దానికి తెలుసు. అందుకే దురాశాపరుడైన రామయ్యకు బుద్ధి చెప్పాలనుకుంది. పైకి మాత్రం 'రా రామయ్యా... వచ్చి నా చర్మం వలుచుకెళ్లు' అంది ఎప్పటిలాగే. రామయ్య సంతోషంగా చాకు తీసుకుని ఏనుగు దగ్గరకు వెళ్లాడు. అంతే... అతనిని తొండంతో పట్టుకుని కిందపడేసి కాలితో తొక్కి చంపేసింది.